


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 11 ఆగస్టు 2025

పేజీలు - 10


### ఎర్రచందనం స్మగ్లర్....

# నాగదస్తగిరి రెడ్డి అరెస్ట్

రెండు కార్లు టూవీలర్ ఒక టన్ను ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరిక



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** జిల్లాలో అక్రమంగా ఎర్రచందనం రవాణా చేస్తున్న కరుడుగట్టిన స్మగ్లర్ నాగ దస్తగిరి రెడ్డి అతని ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదివారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కడప జిల్లా, చుట్టుపక్కల ఇతర జిల్లాల్లో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఆరు మంది స్మగ్లర్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 52 ఎర్రచందనం దుంగలతో పాటు రెండు కార్లు ద్విచక్ర వాహనంను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు, మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ వచ్చిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ శంకర్ రెడ్డి మైదుకూరు రూరల్ ఇన్స్పెక్టర్ శివశంకర్, చా పాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ చిన్న పెద్దయ్య టాస్క్ ఫోర్స్ ఎస్సై రాజకుమార్ వారి సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు, వాహనాల తనిఖీలులో భాగంగాశనివారం చాపాడు మండలం చిన్నపరదాయపల్లె రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా ప్రొద్దుటూరు వైపు నుండి ఇన్నోవా, షిఫ్ట్ డిజైర్ రెండు కార్లు అతివేగంగా ..మిగతా 2వపేజీలో

## నష్టపోయిన రైతులకు ప్రభుత్వం రూ.83 లక్షల నష్టపరిహారం అందించింది

గృహ నిర్మాణ శాఖ మంత్రి



6లో

### ఆర్అండ్ బి అధికారులు..

# అప్రమత్తంగా ఉండాలి!



2లో

కడప - బద్వేల్ రోడ్డు మార్గంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

కల్వర్టు నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రతిపాదన పంపాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశం

# ప్రచారానికి స్వస్తి నోట్లతో కుస్తీ



అధికార టీడీపీ - వైసీపీ పార్టీల అధిష్టానాలు పులివెందుల జడ్పీటీసీ ఎన్నికను సవాల్‌గా తీసుకున్నాయి. హెూరాహెూరీ తలపడుతున్నాయి. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైయస్.జగన్ సొంత మండలం కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ స్థానాన్ని సాధించాలని పట్టుదలగా ఉన్నారు.

- ముగిసిన జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం
- స్థానికేతరులు పులివెందుల వీడాలని అధికారుల ఆదేశాలు
- ఈనెల 12న ఎన్నికలు.. ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం
- ఓట్లకోసం నోట్లతో ప్రలోభాలు..

◆ పులివెందుల నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) సతీమణి మారెడ్డి లతారెడ్డి టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉండగా వైసీపీ నుంచి హేమంత్ రెడ్డి పోటీ చేస్తున్నారు.

◆ ప్రతిపక్ష నేత జగన్‌ను సొంత అడ్డాలోనే మానసికంగా దెబ్బతీసేందుకు అందివచ్చిన జడ్పీటీసీ ఎన్నికలను టీడీపీ నేతలు అవకాశంగా తీసుకున్నారు.

◆ స్థానికేతరులు ఎవరు పులివెందుల జడ్పీటీసీ పరిధిలో ఉండకుండా వెళ్ళాలని జిల్లా యంత్రాంగం హెచ్చరిస్తోంది. దీంతో నేతలు తిరుగు ప్రయాణమయ్యారు. అయితే కొంత మంది నేతలు మాత్రం పక్కమండలాల్లో, సమీప గ్రామాల్లో మకాం వేసినట్లు తెలుస్తోంది.

◆ పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు 550 మంది పోలీసులు, 4 ఏపీ ఎస్పీ ప్లటూన్లు, ఏఆర్ పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఒంటిమిట్టకు 650 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

టీడీపీ - వైసీపీ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల్లో ప్రచారానికి తెరపడింది. ఆదివారం 5 గంటలకు గడువు ముగిసింది. మైకులు మూగబోయాయి. ఇతర ప్రాంతాల నేతలెవరు పులివెందులలో ఉండకూడదని జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఆదేశించింది. ఈ నెల 12న ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఇరుపార్టీల నేతలు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రలోభాలకు పాల్పడుతున్నారు. గ్రామస్థాయి నేతలను మచ్చిక చేసుకుని ఓట్ల కొనుగోలుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. గుట్టుగా నోట్ల పంపిణీ మొదలైంది. అధికార టీడీపీ - వైసీపీ పార్టీల అధిష్టానాలు పులివెందుల జడ్పీటీసీ ఎన్నికను సవాల్‌గా తీసుకున్నాయి. హెూరాహెూరీ తలపడుతున్నాయి. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైయస్.జగన్ సొంత మండలం మిగతా 2పేజీలో



# పోలింగ్‌కు సర్వం సిద్ధం!

పారదర్శకంగా జడ్పీటీసీ ఉప ఎన్నికలు

ఈనెల 12న జరగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

జిల్లాలో ఈనెల 12న జరగనున్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ పక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. మిగతా 2వపేజీలో

### ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే...

# చర్యలు తప్పవు

డిజిపి కోయ ప్రవీణ్



2లో

### ఆర్టీపీపీ- ప్రొద్దుటూరు మధ్య

# రాకపోకల బంద్

పెన్నా నదికి చేరిన కృష్ణా జలాలు

పెన్నా నదిలో కొట్టుకుపోయిన మట్టి రోడ్డు

పెరిగిన నీటి ప్రవాహముతో రాకపోకల బంద్

మైలవరం జలాశయాల నుంచి పెన్నా నదికి పది వేల క్యూసెక్కుల నీరు విడుదల



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి ప్రొద్దుటూరుకు వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పెన్నా నదికి నీటి ప్రవాహం పెరగడంతో పెన్నా నది పొద్దుటూరుకు వెళ్లే మార్గంలో ఉన్న మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో ఆర్టీపీపీ ..మిగతా 3వపేజీలో

# ఎర్రచందనం స్మగ్లర్ నాగదస్తగిరి రెడ్డి అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)



రావడంతో పోలీసులు గమనించి వాటిని చాకచక్యంగా పట్టుకొని అందులోని 6 మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి వారి వద్దనున్న ఎర్రచందనం దొంగలను వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు, ఈ ముఠా వెనుక ఇంకా కొంతమంది బడా స్మగ్లర్లు ఉన్నట్లు తెలిసిందని వారిని అరెస్టు చేయడానికి స్పెషల్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అరెస్ట్ అయిన వారిలో చాపాడు మండలానికి చెందిన ఇరగం రెడ్డి నాగదస్తగిరి రెడ్డి, ప్రొద్దుటూరు టౌన్‌కు చెందిన ముదిరెడ్డి రామమోహన్ రెడ్డి ఇదే ప్రాంతానికి చెందిన ఉమ్మనబోయిన కృష్ణయ్య పెండ్లిమర్రి మండలానికి చెందిన కాయలు శ్రీనివాసులు ఇదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తి శనివారపు బాల గంగిరెడ్డి, చక్రాయపేట మండలానికి చెందిన బండ్రెడ్డి ఓబుల్ రెడ్డి అను ఆరుగురి ముద్దాయిలను అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగింది అన్నారు, ఇరగంరెడ్డి నాగస్కిరెడ్డి అను అతను గతంలో మోస్ట్ వాంటెడ్ ఎర్రచం దనం స్మగ్లర్ అని జిల్లాలో ఇతనిపై ఇప్పటికే సుమారు 86 ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు 24 దొంగతనాలు కేసులు ఉన్నాయని గతంలో మూడుసార్లు పిడి యాక్ట్ కూడా నమోదు చేయడం జరిగిందని అన్నారు, ఇతని భార్య లాలూబి పై కూడా ఎర్రచందనం కేసులు ఉన్నాయి అని ప్రస్తుతం ఈమె అరెస్టై జైల్లో ఉందని తన కుటుంబ సభ్యులైన లాలు భాష, ఫక్రుద్దీన్, జాకీర్ లు కూడా పేరు మోసిన ఎర్రచందనం స్మగ్లర్లు వీరిపై అనేక వందల కేసులు చాలాసార్లు పిడి యాక్ట్ పెట్టడం జరిగిందన్నారు, ఇతను ఎక్కువగా పాలకొండలు లంకమల్ల అటవీ ప్రాంతం నుంచి ఎర్రచందనం దుంగలను నరికి ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేస్తూ ఉంటాడని అన్నారు, నాగ దస్తగిరి రెడ్డి వారి అనుచరులతో ఢిల్లీలో ఉండే సలీం అనే పేరుమోసిన స్మగ్లర్ కు ఎర్రచందనం పంపించడం జరిగేదని అక్కడినుండి హవాలా ద్వారా డబ్బులను హైదరాబాదులో ఉండే విక్రమ్ సింగ్ సోలంకి ద్వారా అతనికి డబ్బులు చేరేదని తెలిపారు, విక్రమ్ సింగ్ సోలంకిని కూడా వారం కిందట అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు, జిల్లాల ఎర్ర చందనం నరికిన అమ్మిన అక్రమ రవాణా చేసిన అందుకు ఏ విధమైన సహకారం అందించిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి పిడి యాక్ట్ తెరుస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు, ప్రజలు దృష్టికి ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఇస్తే మీ వివరాలు గోప్యంగా ఉంచి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు, ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకోవడానికి కృషిచేసిన కడప టాస్క్ ఫోర్స్ సిఐ శంకర్ రెడ్డి, మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్, చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్అండ్ బి అధికారులు.. అప్రమత్తంగా ఉండాలి!

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్** : ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడం.. భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా బలహీనంగా ఉన్న కల్వర్టులు, వంతెనలు కోతకు గురయ్యే అవకాశమున్న రహదారుల విషయంలో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. కడప– బద్వేల్ రహదారి మధ్యలో కల్వర్టు కూలిపోవడంపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి ఒక ప్రకటన విడుదల చేస్తూ అవసరమైన చోట్ల ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రయాణికులకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా అధికారులు ముందుగానే అప్రమత్తమై తగిన జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు. కడప – బద్వేల్ రోడ్డు మార్గంలో లంకమల అటవీ ప్రాంతంలో కల్వర్టు కూలడంతో ప్రయాణికులకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా.. ప్రత్యామ్నాయంగా మరో రహదారిని తక్షణమే సిద్ధం చేయాలంటూ ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ అధికారులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సూచించారు. ప్రత్యామ్నాయ రోడ్డు మార్గంలో హెవీ వెహికల్స్ సైతం ప్రయాణించే విధంగా రోడ్డు నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. కాగా ఇప్పటికే ప్రత్యామ్నాయ రోడ్డు మార్గంలో పనులు ప్రారంభించడంతోపాటు జంగిల్ క్లియరెన్స్, రోడ్ లెవెలింగ్ పనులను ఆర్ అండ్ బి శాఖ శాఖ అధికారులు. పూర్తి చేశారు. అదే సమయంలో ఈ కల్వర్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా.. ఈ కల్వర్టు నిర్మాణానికి నూతన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# ప్రచారానికి స్వస్తి.. నోట్లతో కుస్తీ...

(మొదటి పేజీ తరువాయి)

కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ స్థానాన్ని సాధించాలని పట్టుదలగా ఉన్నారు. పులివెందులలో గెలిచి రావాలని ఇప్పటికే జిల్లా కీలక నేతలకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో టీడీపీ శ్రేణులు ఉత్సాహంగా పని చేస్తున్నారు. నియోజక వర్గ ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) సతీమణి మారెడ్డి లతారెడ్డి టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉండగా వైసీపీ నుంచి హేమంత్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రతిపక్ష నేత జగన్‌ను సొంత అడ్డాలోనే మానసికంగా దెబ్బతీసేందుకు అందివచ్చిన జడ్పీటీసీ ఎన్నికలను టీడీపీ నేతలు అవకాశంగా తీసుకున్నారు. జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత పులివెందులలోనే మకాం వేసి నాయకులను సమన్వయం చేస్తున్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఈ ఎన్నికల్లో టీడీపీ పక్షాన కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఇక అనకాపల్లి ఎంపీ సీఎం.రమేష్, మంత్రి పార్థసారథి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి వంటి నేతలు పులివెందులలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఇక టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు ఆర్.మాధవీరెడ్డి, పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్‌లతో పాటు జమ్మలమడుగు భూపేష్‌రెడ్డి, బద్వేల్ రితీష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి వంటి జిల్లా నేతలంతా పులివెందులలోనే మకాం వేసి ప్రచారంలో పాల్గొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో జడ్పీటీసీ స్థానాన్ని గెలిచితీరాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తన స్థానాన్ని కోల్పోకుండా కాపాడుకునేందుకు వైసీపీ పోరాడుతోంది. వైయస్.జగన్ సొంత మండలం కావడంతో జడ్పీటీసీ స్థానంలో గెలుపొంది పట్టు నిలుపుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి దాదాపు ఒంటరిపోరాటం చేస్తున్నారని చెప్పవచ్చు. ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ఎంపీ వెన్నంటి నిలిచారు. ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి వంటి నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌తో పాటు మరికొంతమంది ఆపార్టీ నేతలపై దాడి జరగడంతో టీడీపీ – వైసీపీ మధ్య వివాదం రాష్ట్ర స్థాయికి చేరింది. ఇలా రెండు పార్టీల నేతలు జడ్పీటీసీ స్థానాన్ని దక్కించుకునేందుకు తీవ్రంగా పోరాడుతున్నాయి. ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియడంతో స్థానికేతరులు ఎవరు పులివెందుల జడ్పీటీసీ పరిధిలో ఉండకుండా వెళ్ళాలని జిల్లా యంత్రాంగం హెచ్చరిస్తోంది. దీంతో నేతలు తిరుగు ప్రయాణమయ్యారు. అయితే కొంత మంది నేతలు మాత్రం పక్కమండలాల్లో, సమీప గ్రామాల్లో మకాం వేసినట్లు తెలుస్తోంది.

**గట్టి పోలీస్ బందోబస్తు..**

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు 550 మంది పోలీసులు, 4 ఏపీ ఎస్పీ ప్లటూన్లు, ఏఆర్ పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా ఒంటిమిట్టకు 650 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు పులివెందులలో 500 మంది పైగా బైండోవర్ కేసులు నమోదయ్యాయి. ఒంటిమిట్ట మండలంలో 650 మందికి పై బైండోవర్ కేసులు పెట్టినట్లు తెలుస్తోంది. ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎటువంటి అల్లర్లు జరగకుండా నిరంతరం పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

# పోలింగ్‌కు సర్వంసిద్ధం!

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని వీసీ హాల్లో పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పులివెందుల ఒంటిమిట్ట ఉప ఎన్నికలను పకడ్బందీగా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 12న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.. ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి మొదటి విడత రాండమైజేషన్ పూర్తి చేసి రెండు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సంబంధించిన మెటీరియల్ను పోలింగ్ కేంద్రాలను పంపించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10 ఆదివారం సాయంత్రం వరకు ఉప ఎన్నికల క్యాంపెయిన్ సమయం ముగుస్తుందని అభ్యర్థులు, పార్టీలు, ప్రతినిధులు, ఎటువంటి ప్రచారం నిర్వహించడం నిషేధమన్నారు. అలాగే స్థానికేతరులు క్యాంపియన్‌లో పాల్గొన్నవారు ఆయా ప్రాంతాల నుంచి బయటికి వెళ్లాలన్నారు. లేని పక్షంలో మోడల్ కూడా కండక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఓటర్లకు పులివెందుల 95% ఒంటిమిట్టలో 96% పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలినవి ఆదివారం సాయంత్రం లోపల అందజేస్తామన్నారు. గతంలో ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పులివెందులలో 15 క్రిటికల్ పోలీస్ స్టేషన్లను ఒంటిమిట్టలో 10 క్రిటికల్ పోలీస్ స్టేషన్లను గుర్తించడం జరిగిందన్నారు అక్కడ సిసి కెమెరాల పర్యవేక్షణ, వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ లేని పోలింగ్ స్టేషన్లో వద్ద మైక్రో అబ్సర్వ్లను నియమించామని తెలిపారు. అలాగే ఉప ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్లో వద్ద త్రాగునీరు మెడికల్ ఎమర్జెన్సీ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామపంచాయతీలు వద్ద పరిధిలో లేని పోలింగ్ స్టేషన్లు పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ సిస్టం సంబంధించి ఆర్టీసీ ఆటోలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. అలాంటి పోలింగ్ బూతుల వద్ద నలుగురు సిబ్బందితో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ నాడు పవర్, క్యూలైన్ మేనేజ్మెంట్ వంటివి పూర్తి స్థాయిలో సిద్ధం చేశామన్నారు ఈనెల 11వ తేదీన ఉదయం పులివెందుల ఒంటిమిట్టకు పోలింగ్ మెటీరియల్ ను అందజేయడం జరుగుతుందన్నారు. హింసాత్మక ఘటనలకు తావు లేకుండా కట్టుతిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలింగ్ తేదీ నాడు ఐదు గంటల వరకు క్యూలో నిలబడిన వారందరికీ ఓటు వేయడానికి అనుమతి ఉంటుందన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పోలింగ్ లో పాల్గొని తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూములకు తరలించడం జరుగుతుందన్నారు ఈనెల 14వ తేదీన స్థానిక మూలాన ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ నందు కౌంటింగ్ ప్రక్రియ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.

**సమస్యాత్మక ప్రాంతాలలో ఆర్మ్మ్‌ర్ ఫోర్స్**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జడ్పీటీసీ ఉపఎన్నికలకు సంబంధించి గత పది రోజులుగా కసరత్తులు ప్రారంభించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా సమస్యాత్మక ప్రాంతాలలో ఆర్మ్మ్‌ర్ ఫోర్స్ నియమించడం జరిగిందన్నారు రూట్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసుకొని స్టాటిస్టికల్ సర్వే లైన్స్ తో కట్టుదిట్టమైన పటిస్తా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు జిల్లాలోని మొత్తం 13 చెక్ పోస్ట్ ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పులివెందుల ఒంటిమిట్ట నియోజకవర్గ పరిధిలోని ఎంట్రీ పాయింట్లు వద్ద కట్టుదిడ్డమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. క్యాంపెయిన్ పూర్తయిన తర్వాత స్థానికేతరులు ఎవరు ఆయా ప్రాంతాలను వీడి వెళ్లాలన్నారు హొటల్స్ లాడ్జిలు కళ్యాణ మండపాలు అన్నిటిని పరిశీలిస్తున్నామని తెలిపారు. ట్రబుల్ షూటర్స్, బాంబు మేకర్, రౌడీషీటర్స్ నేర చరిత్ర కలిగిన వారందరి బైండోవర్ చేశామన్నారు. ఎన్నికలకు సమస్యలు సృష్టిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు పోలింగ్ స్టేషన్లో వద్ద వంద మీటర్ల పరిధిలో ఏపీఎస్పీ బెటాలియన్ తో సెక్యూరి, వీడియో కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. చదురుమదురు సంఘటనలు జరగకుండా వజ్రా వెహికల్స్, మొబైల్ కెమెరా వెహికల్స్, నేత్ర వంటి అత్యాధునిక వ్యవస్థలతో గస్తీ కాస్తున్నామన్నారు. అలాగే పులివెందుల ఒంటిమిట్ట ప్రాంతాలలో రెండు డ్రోన్లతో గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రిటికల్ సమస్యాత్మక ప్రాంతాలలో అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు గ్రామాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి మూడు గ్రామాలను పరిధిలో పోలీస్ ఇన్స్పెక్టర్ పదిమంది కానిస్టేబుల్ తో భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఎప్పటికప్పుడు పరిస్థితితులను అంచనా వేస్తూ రాత్రి సమయాల్లో కూడా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈనెల 12వ తారీకు జరగనున్న జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని ముందస్తు సమాచారాన్ని డిజిపి కోయ ప్రవీణ్ తెలిపారు ఈ సందర్భంగా డిఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ

పులివెందుల జడ్పిటిసి ఎన్నికల ప్రచార సమయం ఆదివారం అనగా 10.08.2025 వ తేదీ సాయంత్రం ముగిసినందున, పులివెందుల జడ్పిటిసి ఎన్నికల అభ్యర్థులు ఎవరూ ఈ క్షణం నుండి ఎలాంటి రూపంలోనైనా ఎన్నికల ప్రచారం చేయరాదు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ప్రచార కార్యక్రమాలు నిర్వహించిన పక్షంలో, సంబంధిత అభ్యర్థులు మరియు సహకరించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. అలాగే, పులివెందుల పట్టణంలోని అన్ని లాడ్జ్ యజమానులకు తెలియజేయబడునదేమనగా, మీ లాడ్జ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు స్థానికేతర నాన్ లోకల్ వ్యక్తులను బస చేయుటకు అనుమతి ఇవ్వకూడదు. బస చేయుటకు వచ్చిన ప్రతి వ్యక్తి యొక్క పూర్తి వివరాలు (పేరు, చిరునామా, సంప్రదింపు నంబర్, గుర్తింపు రుజువు) తప్పనిసరిగా నమోదు చేయాలి. వారు లాడ్జ్ చేరే సమయంలో వారి సామానులు, సంచులు, పార్శిల్స్ మొదలైనవి పూర్తిగా తనిఖీ చేయాలి. తనిఖీలో ఏవైనా అనుమానాస్పద వస్తువులు లేదా పదార్థాలు కనబడిన వెంటనే పులివెందుల పోలీసు అధికారులకు తక్షణమే సమాచారం అందించాలి మరియు పులివెందుల మండల ప్రజలు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించి, స్వేచ్ఛాయుత, శాంతియుత ఎన్నికలు జరిగేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## టిడిపిలో చేరిన దళిత నాయకుడు
# పెనుబాల విజయ్ కుమార్



**కడప రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రముఖ దళిత నాయకుడు పెనుబాల విజయ్ కుమార్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అన్నమయ్య పార్లమెంటు అధ్యక్షులు చెమర్తి జగన్మోహన్ రాజు సమక్షంలో టిడిపిలో చేరారు. రాంప్రసాద్ రెడ్డి పెనుబాల విజయ్‌కుమార్‌కి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో లోకేష్ సమ క్షంలో, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకుంటారని తెలిపారు. చంద్రబా బు నాయుడు పిలుపుమేరకు కొన్ని గ్రామాలను దత్తత తీసుకుంటానని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి సేవలు మరువలేనివని కొనియాడారు. జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీటెక్ రవి సతీమణి అధిక మెజారిటీతో గెలుస్తుందని చెప్పారు. వివేకానంద రెడ్డి కుమార్తె సునీతకు న్యాయం చేయాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవిని కోరారు.

## సాయినాథ్ శర్మకు ఘనస్వాగతం



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: కమలాపురం నియోజకవర్గం పెండ్లి మర్రి మండలం చెర్లోపల్లి పంచాయతీ పగడాల పల్లికి చెందిన అవధూత శ్రీ పుల్లయ్య స్వామి ఆరాధన 76,వ ఉత్సవం సందర్భంగా తెలుగునాడు ప్రజా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, వైసీపీ రాష్ట్ర నాయకుడు కాశీభట్ల సత్య సాయి నాథ్ శర్మ పగడాల పల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆదివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలోవచ్చిన సందర్భంగా భాజా భజంత్రీలతో బాణసంచా పేల్చుతూ ఘనంగా ఆహ్వానించారు. ఆధ్యాత్మిక ప్రాంతానికి చెర్లోపల్లి పంచాయతీ నిలయంగా మారిందని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పుల్లయ్య స్వామి వంశ పారంపర్య మనుమడు రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.రామ్మోహన్ రెడ్డి నరసింహారెడ్డి సిద్ధారెడ్డి సాయినాథ్ శర్మ అభిమానులు పద్మాకర్ రెడ్డి చంద్రారెడ్డి బాలకృష్ణారెడ్డి ఓబుల్ రెడ్డి మాధవరెడ్డి, భారీ సంఖ్యలో గ్రామస్తులు అభిమానులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సాయినాథ శర్మ కు ఆలయ వీరాభిమానులు శాలువలు కప్పి సన్మానించారు.

# వైసీపీతోనే సంక్షేమం సాధ్యం

## వైసిపి నాయకుడు షేక్ ఇస్మాయిల్



**కమలాపురం, మేజర్‌న్యూస్:** పులివెందుల ఉప ఎన్నికల సందర్భంగా వైసిపి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న హేమంత్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని వైయస్ ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ కోరారు, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, వైసిపి కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు, కమలాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి నరేన్ రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో పులివెందల లోని అచ్చివెల్లి గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న ఇస్మాయిల్, ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఆయన మాట్లాడుతూ దివంగత జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి కుమారుడు హేమంత్ రెడ్డికి వైయస్సార్సీ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు సీటు కేటాయించడం జరిగిందన్నారు, 12వ తేదీ జరిగే జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై అమూల్యమైన ఓటును వేసి హేమంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సంక్షేమం అందించింది ప్రజలకు అండగా నిలిచింది వైయస్సార్సీపి అని గుర్తు చేశారు, కూటమి నాయకులు చెప్పే అపద్ధపు మాటలు నమ్మవద్దని, డబ్బులతో ప్రలోభాలకు గురి చేస్తారని, డబ్బులకు లొంగకుండా వైకాపా పార్టీ కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు..

# ఆర్అండ్ బి అధికారులు అప్రమత్తంగా ఉండాలి!

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడం.. భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా బలహీనంగా ఉన్న కల్వర్టులు, వంతెనలు... కోతకు గురయ్యే అవకాశమున్న రహదారుల విషయంలో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. కడప- బద్వేల్ రహదారి మధ్యలో కల్వర్టు కూలిపోవడంపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి ఒక ప్రకటన విడుదల చేస్తూ అవసరమైన చోట్ల ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రయాణికులకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా.. అధికారులు ముందుగానే అప్రమత్తమై తగిన జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు. కడప - బద్వేల్ రోడ్డు మార్గంలో.. లంకమల అటవీ ప్రాంతంలో కల్వర్టు కూలడంతో ప్రయాణికులకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయంగా మరో రహదారిని తక్షణమే సిద్ధం చేయాలంటూ ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ అధికారులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సూచించారు. ప్రత్యామ్నాయ రోడ్డు మార్గంలో హెవీ వెహికల్స్ సైతం ప్రయాణించే విధంగా రోడ్డు నిర్మాణం.. యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. కాగా, ఇప్పటికే ప్రత్యామ్నాయ రోడ్డు మార్గంలో పనులు ప్రారంభించడంతోపాటు జంగిల్ క్లియరెన్స్, రోడ్ లెవెలింగ్ పనులను ఆర్ అండ్ బి శాఖ శాఖ అధికారులు. పూర్తి చేశారు. అదే సమయంలో ఈ కల్వర్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా.. ఈ కల్వర్టు నిర్మాణానికి నూతన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## ఆర్టిపిపి- ప్రొద్దుటూరుల రాకపోకల బంద్

(మొదటి పేజీ తరువాయి)



నుంచి ఉద్యోగులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రొద్దుటూరు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీపిపి నుంచి వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు ప్రొద్దుటూరు ప్రాంతంలో రాకపోకలు చేస్తూ ఉంటారు. ప్రొద్దుటూరుకు ఆర్టీపీపీ కి మధ్య పెన్నా నది ఉంది. ఈ పెన్నానదిలో మట్టి రోడ్డును తాత్కాలికంగా వేశారు. నదికి నీటి ప్రవాహం పెరిగి మట్టిరోడ్డు కొట్టుకుపోవడంతో కొన్ని రోజులు పాటు రాకపోకలుకు ఇబ్బందులు ఏర్పడుతాయి. అయితే ప్రొద్దుటూరు వెళ్లాల్సిన వారందరూ ఇల్లూరు గ్రామం క్రాస్ రోడ్డు నుంచి వెంకటాపురం, సోములవారిపల్లె గ్రామాల నుంచి పోట్లదుర్తి గ్రామం వద్దకు వెళ్లి పెన్నానదిలో ఉన్న బ్రిడ్జి మీదుగా చుట్టూ శ్రీ అయ్యప్పస్వామి స్వామి దేవాలయం మీదుగా వెళ్లాల్సి ఉంది. దీంతో ప్రయాణికులు ప్రజలు ఉద్యోగులు, కార్మికులు చుట్టూ వెళ్లడానికి నానా తంటాలు పడుతున్నారు.

**నత్త నడకన ఉన్న ఆర్టీపిపి పొద్దుటూరు నదిపై బ్రిడ్జి**

ఆర్టిపిపి - ప్రొద్దుటూరు మార్గాల మధ్య రామేశ్వరం వద్ద పెన్నా నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి ప్రస్తుతం పిల్లర్ల స్థాయికి వచ్చింది. నిర్మాణం పనులు చాలా ఆలస్యంగా నత్తనడకన నడుస్తుండడం ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఆర్టీపీపీ- ప్రొద్దుటూరు మార్గాల మధ్య పెన్నానదిపై రాకపోకలు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గాను బ్రిడ్జి నిర్మాణము చేపట్టారు. ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణ దశలో ఉంది .ఏ చిన్నపాటి నీటి ప్రవాహం జరిగిన మట్టిరోడ్డు కొట్టుకుపోయి రాకపోకలు జరుగుతూ ఉండడం సర్వసాధారణంగా ఉందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి చేయాలని పలువురు ఉద్యోగులు, కార్మికులు కోరుతున్నారు. పదివేల క్యూసెక్కులు విడుదల గండికోట ప్రాజెక్ట్ కు కృష్ణజలాలు పెరగడంతో గండికోట ప్రాజెక్టు నుంచి నీటిని మైలవరం రిజర్వాయర్ కు విడుదల చేశారు. మైలవరం రిజర్వాయర్ లో కూడా నీరు అధికంగా ఉండడంతో గేట్లు ఎత్తి పెన్నానదికి పదివేల క్యూసెక్కులు విడుదల చేశారు. నీటి ప్రవాహం అధికంగా పెరిగింది. పలు నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలకు హెచ్చరిక చర్యలను కూడా సంబంధిత అధికారులు జారీ చేశారు. ఆర్టిపిపి - పొద్దుటూరు ప్రాంతాల మధ్య ఉన్న పెన్నానదిలో ఉన్న మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ప్రజలందరూ ప్రొద్దుటూరుకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పటికే సమీప నది ప్రవాహ గ్రామాల్లో ప్రజలకు హెచ్చరికలను తాహసిల్దార్ శోభన్ బాబు చేశారు. నీటి ప్రవాహము పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రజలు చాలా అప్రమత్తగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

# పులివెందుల, ఒంటిమిట్ట, జడ్పీటీసీ అభ్యర్థులను ఆదరించండి

## వైసిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం త్రివేణి రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జరగబోవు జడ్పిటిసి ఎన్నికల్లో వైయస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట, మండలాల్లో జరుగు జడ్పిటిసి ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తుమ్మల హేమంత్ రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిలను ఆదరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరం త్రివేణి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి త్రివేణిరెడ్డి ఫోన్ ద్వారా మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు జెడ్పిటిసి స్థానాలకు జరగబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని ఆమె అయా మండల ప్రజలకు తెలియజేశారు. గతంలో జగనన్న పరిపాలన మీరు ఫ్యాన్ గుర్తు కు ఓట్లు వేసి వేయించి అఖండ మెజారితో గెలిపించాలని రెడ్డి ఓటర్లకు సూచించారు.

# వేరు వేరు ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఒకరు మృతి,మరొకరి గాయాలు






**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండల పరిధిలో జరిగిన వేరు వేరు రోడ్డు ప్రమాదాలల్లో ఒక యువకుడు మృతి చెందగా, మరొక యువకుడికి బలమైన గాయలయ్యాయి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చాపాడు మండలం సిద్ధారెడ్డిపల్లికి చెందిన గానుగపెంట భూషణం (21)అనే యువకుడు అల్లాడుపల్లిలో తన చెల్లి పెళ్లి ముగించుకొని తన తల్లితో పాటు బైకు మీద తన భావ గారింటికి వెళ్ళు సమయంలో ప్రొద్దుటూరు రోడ్డు లోని పాత మునిసిపల్ ఆఫీస్ దగ్గర ఆగి వున్న ఇన్నోవా కారును వేగంగా వచ్చి బైకు ఢీ కొనడంతో భూషణం మెడకు బలమైన గాయాలు కాగా చెవినుండి రక్తము కారడం జరిగిందని వెంటనే అతనిని మెరుగైన వైద్యం కొరకు 108 అంబులెన్సులో కడప ప్రైవేట్ హాస్పిటల్ కు పంపినట్లు తెలిపారు.అలాగే మైదుకూరు మండలం బసాపురం సమీపంలో రోడ్డు ప్రమాదంలో మరో యువకుడు మృతిచెందారు.మృతి చెందిన యువకుడు యర్రగుంట్లకు చెందిన పవన్ (23) గా గుర్తించారు. బద్వేల్‌లో ఉన్న తన అక్కతో రాఖి కట్టించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా లారీ ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. మృత్యు వార్త విన్న తన కుటుంబ సభ్యులు కన్నీటి పర్యతమయ్యారు. పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### అమ్మవారి సన్నిధిలో అట్టహాసముగా వర్తక సంఘం అధ్యక్షునిగా

# కొండపల్లి ప్రమాణ స్వీకారం



**ఆర్యవైశ్య ప్రముఖులచే ఆర్యవైశ్య వర్తక సంఘం పాలకమండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం**

**ప్రమాణ స్వీకార మహోత్సవానికి భారీగా వచ్చిన ఆర్యవైశ్యులు...**

**పాలకమండలిని అధ్యక్షుడు మరియు సభ్యులను వేదమంత్రాలతో ఆశీర్వదించిన పెంచలకోన నరసింహస్వామి ఆలయ వేద పండితుల ఆశీర్వచనం**





**బద్వేల్, మేజర్‌న్యూస్:** అమ్మవారి సన్నిధిలో అట్టహాసముగా వర్తక సంఘం అధ్యక్షునిగా కొండపల్లి చిన్న సుబ్బారావు మరియు ఆర్యవైశ్య వర్తక సంఘం పాల కమండలి సభ్యులచే ఆర్యవైశ్య ప్రము ఖులచే ప్రమాణ స్వీకారం మహోత్స వానికి ముఖ్య అతిథులుగా మాజీ టిటిడి బోర్డు మెంబర్ చిప్పగిరి ప్రసాద్ కడప జిల్లా ఆర్యవైశ్య వర్తక సంఘం జిల్లా అధ్య క్షుడు కార్యక్రమంలో పాల్గొన్నరు.బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం నూతన అధ్యక్షుడిగా బద్వేల్ ఆర్యవైశ్యులు తమ ఓటు ద్వారా కొండపల్లి చిన్న సుబ్బారావును అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం పోరుమామిళ్ల రోడ్డు లోని గాంధీ మహాత్మునికి పూలమాల లేసి నివాళులు అర్పించిన అనంతరం ఆర్యవైశ్యుల భారీ ర్యాలీతో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థానము నందు అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాల అనంతరం ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమాన్ని ఆర్య వైశ్య ప్రముఖులు చిప్పగిరి ప్రసాద్ సారథ్యంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్య క్షునిగా కొండపల్లి చిన్న సుబ్బారావు గౌరవ అధ్యక్షులుగా కనమర్లపూడి ప్రసా ద్ కార్యదర్శిగా ఉరిమి శ్రీనివాసులు కోశాధికారిగా భూపాలం నాగరాజా ఉపా ధ్యక్షులుగా మాలేపాటి వెంకటేశ్వరరావు, జూటూరు నాగరాజా, చలపాటి రవికుమార్, గురు రైస్‌మిల్ అధినేత ప్రసాద్, దర్శిసుబ్బరాజా. యాదాళ్ల కృష్ణ మూర్తి. జాయింట్ సెక్రటరీగా బెస్తమల్ల సునీల్ సకలగోవిందస్వామి, దిండు కుర్తి సుబ్బరాయుడు, జాయింట్ ట్రెజరర్‌గా చిన్ని నరసింహ కొప్పరపు శ్రీనివా సులు, గుబ్బ వెంకటసుబ్బయ్య, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య వారిచే మాజీ టీటీడీ బోర్డు చైర్మన్ చిప్పగిరి ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు అనం తరం పాలకమండలి సభ్యులచే విరివిరిగా ప్రమాణ స్వీకారం చేయించి వారిని అభినందించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు వర్తక సం ఘం అధ్యక్షుడిని ఘనంగా సన్మానించి పూర్వ అభినందనలు తెలిపారు. ప్రమా ణస్వీకారం అనంతరం పాలకమండలి సభ్యులకు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు శాలువలతో ఘనంగా సన్మానించారు.

## పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచారంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక సందర్భంగా ఆదివారం నల్లపురెడ్డి పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లగొం డు వారి పల్లె గ్రామం నందు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ప్రతి ఇంటింటికి వెళ్ళి కూటమి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డిని గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, గత పాలకులు ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి లతా రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇన్చార్జి బి.టెక్ రవి, కూటమి జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నాగేంద్ర, వెంకటేశ్వర రెడ్డి, పరమేశ్వర రెడ్డి, జయరామి రెడ్డి,మాజీ జడ్పీ టీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, నంద్యాల హరినాథ్ రెడ్డి, మాజీ తెదేపా పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, కొర్రపాడు సుధాకర్ రెడ్డి, బచ్చల ప్రతాప్, కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, రసూల్ గౌస్, చీమల రాజశేఖర్ రెడ్డి, పొలిమేర నవీన్ కుమార్ రెడ్డి, నాగేంద్ర, వద్ది ఓబులేసు, అయ్యవారి పల్లె శివరాం, బాయికాటి బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటికకు దారి ఎక్కడ

### మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు దారి ఇవ్వండి - పెద్దలేబాక గ్రామ ప్రజలు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** స్మశాన వాటిక ఇచ్చారు అక్కడికి మృతదేహాలు తీసుకెళ్లేందుకు దారి ఇవ్వండి అంటూ పెద్దలేబాక గ్రామ ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు, వివరాల్లోకెళ్తే ఆదివారం విలేకరులకు వారు ఇచ్చిన సమాచారం మేరకు స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్న మా ఎస్సీ కాలనీ ప్రజలకు గతంలో స్మశాన వాటిక ఇచ్చారరు కానీ అక్కడికి వెళ్లేందుకు దారి ఇవ్వలేదన్నారు, ఓ రైతు తన పొలంలో నుంచి వెళ్లేందుకు కొంతమేరకు అనుమతించారు కానీ ఇప్పుడు వర్షాలు పడుతున్న సందర్భంగా వ్యవసాయ పనులు ప్రారంభించారు ఎవరైనా మరణిస్తే మృతదేహాన్ని ఎలా తీసుకెళ్లాలి అంటూ విలేకర్ల సమావేశం లో అడిగారు, మాకు స్మశాన వాటికకు వెళ్లేందుకు దారి ఇప్పించండి అంటూ మీడియా ముందరకొచ్చి కోరారు..

## పేదవారికి అండ ముఖ్యమంత్రి సహాయ నిధి

### మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పేద మధ్యతరగతి వారికి సీఎం సహాయనిధి ఎంతో తోడ్పడుతుందని పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలోని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ స్వగృహంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 11,50,350 (11 లక్షల 50వేల 350 రూపాయలు) 20 మంది బాధితులకు అందజేసినట్లు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తెలిపారు. దువ్వూరు మండలానికి సంబంధించి ఇద్దరికీ 75 వేల రూపాయలు 2చెక్కులు అందించినట్లు టిడిపి మండల కన్వీనర్ రమణారెడ్డి తెలిపారు.పోలక నీరజాకు 40 వేల రూపాయలు చెక్కు, ఆర్ల శ్రీనివాస్ యాదవ్ కు 35 వేల రూపాయలు చెక్కును అందజేసినట్లు దువ్వూరు మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడప శిల్పారామంలో హర్ ఘర్ తిరంగా మహోత్సవాలు




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** హనగరంలోని శిల్పారామం లో హర్ ఘర్ తిరంగా మహోత్సవాలను ఘనంగా ప్రారంభించారు.ఆదివారం సాయంత్రం 6 గంటలకు శిల్పారామం పరిపాలన అధికారి ఎస్ .కృష్ణ ప్రసాద్ 79వ స్వాతంత్ర దినోత్సవ వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ఈ స్వాతంత్ర దినోత్సవం కోసం పోరాటం చేశారని తెలిపారు .అందులో ముఖ్యంగా గాంధీ మహాత్ముడు చేసిన పోరాటం వలన ఈ స్వాతంత్ర్యం లభించిందని అన్నారు.ఈ వారోత్సవాలను భారత ప్రభుత్వం వారు వారం రోజులు జరుపుకోవాలని ఆదేశించడం జరిగిందని, కావున భారతియులైన మనము ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని సూచించారు . మనకోసం అహర్నిశలు శ్రమబడు తున్న జవానులకు వందనములు తెలిపారు. అనంతరం వందేమాతరం గీతంతో ఈ ఉత్సవాలను ప్రారంభిం చబడినాయి. అఖిల్ వారి సహకారంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## కోన మల్లేశ్వర స్వామి ఆలయంలో మూడు లక్షల రూపాయలతో వసతి గృహం



**లింగాల మేజర్‌న్యూస్ :** పార్నపల్లెలో వెలసిన కోన మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులకు కునుకుంట్ల కోనప్ప, జ్ఞానమ్మ ల కుమారుడు కునుకుంట్ల లోకనాథ్ మూడు లక్షల రూపాయలతో వసతి గృహాన్ని నిర్మింపజేశాడు. ఆదివారం ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ ముందుగా లోకనాథ్ కుటుంబ సభ్యులచే కోన మల్లేశ్వరునికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం నూతనంగా నిర్మించిన వసతి గృహంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాథ్ మాట్లాడుతూ కోన మల్లేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు విడిది చేసేందుకు వసతి గృహం నిర్మించినట్లు ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకనాథ్ కుటుంబ సభ్యులు రోజావతి,సాయి సుప్రీత్, పూజ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాడుపల్లి సొసైటీ చైర్మన్‌గా మార్తల నరసింహా రెడ్డి



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండలం అల్లాడుపల్లి సొసైటీ చైర్మన్ గా మార్తల నరసింహారెడ్డిని, డైరెక్టర్లుగా అల్లాడుపల్లి వీరారెడ్డి (గుండు వీరయ్య), మేకల సుదర్శన్ లకు ప్రభుత్వం నుండి అధికారికంగా ఉత్తర్వులు వెలువడిన సందర్భంగా ఆదివారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ స్వగృహం నందు చాపాడు టీడీపీ నాయకులు ద్వార్సల గురివిరెడ్డి, మునిశేఖర్ రెడ్డి, మేకల బాబు, కృష్ణారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, యాపర్ల వెంకట సుబ్బారెడ్డి మరియు పల్లవోలు ప్రభాకర్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# చిన్నారి అత్యాచారం కేసులో నిందితుడు అరెస్ట్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కలసపాడు మండలం గంగాయపల్లె గ్రామానికి చెందిన మూడేళ్ల చిన్నారిపై ఈనెల 7వ తేదీన అదే గ్రామానికి చెందిన ముట్టే నరేంద్ర(20 సం"లు) అలియాస్ జగన్ అత్యాచారం చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును అత్యంతహీనమైన ఫోక్సో కేసుగా పరిగణించ పడిందని డిఎస్పి తెలిపారు. కలసపాడు మండల పరిధిలోని మార్కాపురం వద్ద ఆదివారం ఉదయం నిందితున్ని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పోలీసులు అన్ని రకాల సాక్షాధారాలను సేకరించి నిందితున్ని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. నేరం రుజువైతే నిందితునికి కోర్టు జీవిత ఖైదీ లేదా మరణశిక్ష విధించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో సఫలీకృతులైన కలసపాడు ఎస్ఐ తిమోతి మరియు సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి కానిస్టేబుల్ కృష్ణలు పాల్గొన్నారు.

## కలసపాడు మండలానికి చేరుకున్న తెలుగుగంగ నీళ్లు హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** బ్రహ్మం సాగర్ నుండి తెలుగుగంగ ఎడమ కాలువకు అధికారులు నీళ్లు వదిలారు. ఆదివారం మధ్యాహ్నం సమయానికి కాసినాయన మండలం దాటుకొని కలస పాడు మండలంలోకి చేరుకున్నాయి. మధ్యా హ్నం ఒంటి గంట సమయానికి 39-40 కిలోమీ టర్ కి చేరుకున్నాయి. బద్వేలు నియోజక వర్గం పరిధిలోని బద్వేలు, పోరుమామిల్ల, బి.కోడూరు, కాశినాయన , కలసపాడు, మండలాలలో మెట్ట భూములు ఎక్కువగా ఉండటంతో రైతులు తెలుగుగంగ నీటిపై ఆధారపడాల్సి వస్తుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవడంతో నీటికోసం ఎదురు చూస్తున్న రైతులు తెలుగుగంగ ఎడమ కాలువలో నీరు రావడంతో సంతోషం వ్యక్తంచేస్తూ సాగుకు సిద్ధం అవుతున్నారు రైతన్నలు.

## ఎరుకలపై దాడి చేసిన అగ్రకులాల వారిని అరెస్ట్ చేయాలి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** వేంపల్లి లోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన ఎరుకల కులానికి చెందిన ఎన్. వెంకట లక్షుమ్మతో పాటు ఆమె తల్లి రామలక్షుమ్మలను బాకీ ఉన్నారనే కారణంగా బలవంతంగా కారులో తీసుకెళ్ళి దాడికి పాల్పడిన వారిని వెంటనే పోలీసులు అరెస్ట్ చేయాలని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పెనుగొండ పుల్లయ్య డిమాండ్ చేశారు.ఆదివారం ఎర్రముక్కపల్లెలోని ఏఐవైహెచ్పీఎస్ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రామలక్షుమ్మ పెద్ద కుమార్తె గంగాదేవికి రూ.40 లక్షలు అప్పుగా ఇస్తే, సక్రమంగా చెల్లించకుండా కాలయాపన చేస్తున్నదంటూ ఆ ప్రాంతానికే చెందిన వరప్రసాద్ రెడ్డి, ప్రసాద్, నాగార్జున, వీరి అనుచరులు మహిళలను వారి ఇంటి నుంచి కారులో తీసుకెళ్లి పలు ప్రాంతాలలో 10 రోజులపాటు చిత్రహింసలకు గురిచేయడం దారుణమన్నారు. అంతే కాకుండా మహిళలు నివాసం వున్న ఇంటి పేపర్లు, వ్యక్తిగత బాండ్లు తీసుకు వచ్చి తిరిగి ప్రామిసరీ నోట్లపై కుటుంబసభ్యులతో సంతకాలు తీసుకురావాలంటూ హుకుం జారీ చేశారన్నారు. వారిని చంపేస్తామని బెదిరించిన విషయంపై జిల్లా ఎస్పీకి మే నెల 26న ఫిర్యాదు చేశామన్నారు. అలాగే రాష్ట్ర హోంమంత్రికి, గిరిజన మంత్రికి పిర్యాదు చేశామన్నారు.వీరితో పాటుగా వేంపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కాఫీని ఇచ్చామన్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా వారిపై కేసు నమోదు చేశారే కానీ ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదని ఆరోపించారు.

# కాంగ్రెస్ అభ్యర్థి శివకళ్యాణ్ రెడ్డి గెలిపించండి

### కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం జెడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ అభ్యర్థి శివకళ్యాణ్ రెడ్డి విజయాన్ని సాధించేందుకు ఉత్సాహంగా మద్దతు తెలుపుతూ, ఓటర్లను కలుసుకుంటూ, హస్తం గుర్తు బ్యాలెట్ నంబర్ 3కి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, జమ్మలమడుగు ఇన్‌ఛార్జి శివమోహన్ రెడ్డి, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్, పులివెందుల మండలం ఉపాధ్యక్షులు ఖాదర్, వేంపల్లి మండల అధ్యక్షులు రామకృష్ణ, వేముల మండల అధ్యక్షులు వెంకటేష్, లింగాల మండల అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, ముద్దనూరు మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, పెండ్లిమర్రి మండల అధ్యక్షులు మాసు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రబల్లి నల్లపురెడ్డి పల్లి కాలనీలో ఉత్సాహంగా సాగింది. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, అభ్యర్థి గెలిచిన తర్వాత వాటి పరిష్కారానికి కట్టుబడి ఉంటామని నేతలు హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రమే అభివృద్ధి సాధించగలదని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వారు స్పష్టం చేశారు.అలాగే, కడప జిల్లా నాయకులు షామీర్ హుస్సేన్, సిద్ధిక్, ముభారక్, ఫైరోజ్, ఫజలుల్లా, చాన్,



రెడ్డి, సుభాన్, సాయి, వినయ్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో భాగమై, గ్రామ ప్రజలతో సమావేశమై పార్టీ విధానాలు, అభ్యర్థి శివకళ్యాణ్ రెడ్డి వ్యక్తిత్వం, సేవా భావం, అభివృద్ధి పట్ల అంకితభావం గురించి వివరించారు. నాయకుల పిలుపుకు గ్రామస్థులు స్పందిస్తూ, పెద్ద సంఖ్యలో సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రచారంతో గ్రామంలో ఎన్నికల వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది.

## విజయవంతమైన ఉచిత హెల్త్ క్యాంపు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీరాములపేటలోని కాన్పులాసుపత్రి వద్ద ఉన్న శంకర్రావు వీధి మున్సిపల్ స్కూల్ నందు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శికిలిగిరి ఇర్ఫాన్ బాష ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ మరియు వీర గాయత్రి హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంపు విజయవంతమైంది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు వైద్య సేవలు, అవసరమైన వారు మందులు పొందారు. కాగా ఈ వైద్య శిబిరంలో వైద్యులు డాక్టర్ రాజశేఖర వర్మ, వీరప్రసాద్ రెడ్డి, హరీష్ బాబు, బి.యన్.యల్.రెడ్డి, నాగ శేఖర్ రెడ్డి పాల్గొని, గుండె సంబ ంధిత వ్యాధులకు, చిన్న పిల్లల వ్యాధులకు, నరాల సంబంధిత వ్యాధులకు, ఎముకల సంబంధిత వ్యాధులకు, బీపీ, షుగర్, థైరాయిడ్, విష జ్వరాలు సంబంధిత వ్యాధులకు, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధు లకు, మెదడు వెన్నుముక నరముల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.

## పులివెందుల ఉపఎన్నికల టిడిపి తరఫున ప్రచారంలో పాల్గొన్న ఎర్రగుంట్ల జనసేన నాయకులు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా టీడీపీ తరుపున పులి వెందుల మండలం నల్లపురెడ్డి పల్లె, ఎర్రపల్లె, కొత్తపల్లి గ్రామా లలో ఎన్నికల ప్రచారంలో జమ్మల మడుగు నియోజవర్గం జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ దేరం గుల జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లా డుతూ రాబోయే జెడ్పిటిసి ఎన్ని కల్లో పులి వెందుల మండలం జెడ్పిటిసి అభ్య ర్థిగా పోటీ చేయ బోతున్న మారెడ్డి లతా రెడ్డికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారితో గెలిపిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇత రులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం అధికారుల బాధ్యత

### ఎంపీడీవో రామనాథరెడ్డి




**రాజుపాళెం, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని ఎంపీడీవో ఎం రామనాథరెడ్డి అన్నారు ఆదివారం మండల పరిషత్ సభ భవనంలో ఉప ఎంపీపీఎస్ ఎ నారాయణ రెడ్డి అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు మండల గ్రామస్థాయి అధికారులు కృషి చేయాలన్నారు గ్రామాల్లో పంచా యతి కార్యదర్శి ద్వారా సమస్యలను ప్రజల అవసరాలను గుర్తించే కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామన్నారు వివిధ శాఖల ద్వారా ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు గ్రామాల్లో తాగునీరు పారిశుధ్యం ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు సమస్యలను అక్కడే పరిష్కరిస్తే ప్రజలు మండల కార్యాలయం చుట్టూ తిరిగే పని ఉండదన్నారు అజెండా ప్రకారం ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలు వీలైనంత తొందరగా పరిష్కరించాల న్నారు మండల సమావేశానికి హాజరుకాని అధికారులపై ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు ఉప ఎంపీపీనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే పనులకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడతామన్నారు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళినప్పుడు సమస్యల పరిష్కారం అవుతుందన్నారు పి ఆర్ డి ఈ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా 2024-25 ఏడాదికి గాను 69 పనులకు 7.10 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి అన్నారు ఈ నిధులతోసిమెంట్ రోడ్లు డ్రైన్లు మెటల్ తారు రోడ్లు పనులు చేపడతామన్నారు జడ్పీ సీనరేజ్ నిధుల కింద సిమెంట్ రోడ్లు డ్రైన్లు నిర్మాణానికి 35 లక్షలు కొర్రపాడు,వెలవలి గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న అంగన్ వాడిభవనాల నిర్మాణాలకు జడ్పీ జనరల్ నిధులు 10 లక్షలు మంజూరు అయ్యాయన్నారు ఏవో శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ పంటల పసల బీమాకు ఈనెల 14 వరకు గడువు ఉందన్నారు సాగుచేసిన పంటలకు ఈ క్రాప్ నమోదుచేయించుకోవాలన్నారు.రాయితి పనిముట్ల కోసం రైతు భరోసా కేంద్రంలో రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు ఈ సమావేశంలోఈఓపిఆర్ డి షాకిర్ అలీ ఖాన్ ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ ఆర్ఐ హుస్సేన్ రెడ్డి మస్తాన్ వల్లి అశోక్ మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతి కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు

# రాజీలేని సమరశీ పోరాటాలు చేసి సాధించడమే యుటిఎఫ్ సంఘానికి సాధ్యం

**52 వ ఘనంగాఆవిర్భావ దినోత్సవ వేడుకలు - యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.శివ ప్రసాద్.**



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** రాజీలేని సమరశీల పోరాటాలు చేసి సాధించడమే యుటిఎఫ్ సంఘానికి సాధ్యమని యుటిఎఫ్ కడప జిల్లా కార్యదర్శి టి.శివ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం యుటిఎఫ్ 52 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బద్వేలులోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ పతాకాన్ని బద్వేలు మండల అధ్యక్షులు ఎస్.దేవానందం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.శివ ప్రసాద్ మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తేదీన ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాతలు అప్పారి వెంకటస్వామి, చెన్నుపాటి లక్ష్మయ్య, దాచూరి రామిరెడ్డి ల నేతృత్వంలో ఏర్పాటైన యుటిఎఫ్ నాటినుండి నేటి వరకు విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తున్నదన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదన్నారు. గడిచిన 51 ఏళ్లలో విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఎన్నో హక్కులను, సౌకర్యాలను సాధించిపెట్టిన ఘనత ఒక్క యుటిఎఫ్ కే దక్కుతుందన్నారు. అప్రెంటిస్ విధానం రద్దు, రీ గ్రూపింగ్ స్కేల్స్ సాధన, ఉపాధ్యాయ బదిలీలలో పారదర్శకమైన కౌన్సిలింగ్ విధానం, నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన వంటి వాటిని సాధించడంలో యుటిఎఫ్ పాత్ర గణనీయమైనదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడమే ఏకైక లక్ష్యంగా యుటిఎఫ్ చేపట్టిన పోరాటాలు చారిత్రాత్మకమైనవని ఆయన పేర్కొన్నారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో పని చేస్తున్న యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా పలు సామాజిక కార్యక్రమాల్లో సైతం పాలుపంచుకుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, కరువు కాటకాలు సంభవించినప్పుడు, కరోనా మహమ్మారి విలయ తాండవం చేసినప్పుడు ప్రజలను ఆదుకోవడంలో యుటిఎఫ్ పోషించిన పాత్ర సమాజానికే ఆదర్శవంతమన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా యూటీఎఫ్ సాధించుకున్న హక్కులు, సౌకర్యాలు పాలకుల విధానాల వల్ల కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటాల ద్వారా సాధించుకున్న పెన్షన్ సౌకర్యం సైతం పాలకుల విధానాల వల్ల కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు యుటిఎఫ్ పోరాటాలు సాగిస్తూనే ఉంటుందన్నారు. యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యస్.దేవానందం, కె.సుధాకర్ లు గత ప్రభుత్వం అమలు చేసిన జీవో 117 వల్ల ప్రభుత్వ విద్యారంగం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ నిర్వహణ బాధ్యతల నుండి పాలకులు తప్పుకునేందుకే ఇలాంటి విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలను అమలు చేసేందుకే ప్రయత్నిస్తున్నదని వారు ఆరోపించారు. పాలకుల విధానాల వల్లే ప్రభుత్వ విద్యారంగం నానాటికి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నదని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పే రివిజన్ ను అమలు చేయాల్సిన ప్రభుత్వాలు ఆ వైపుగా కృషి చేయడం లేదన్నారు. వెంటనే 12 వ పిఅర్సీ ని ఏర్పాటు చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ,ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.కంచి రెడ్డి, ఎస్.మస్తాన్ వలి, ఎస్.బాలయ్య, ప్రసాద్, కె.మురళీ క్రిష్ణ, కొండయ్య , డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# లతా రెడ్డిని ఆదరించండి

**హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈ నెల 12వ తేదీ జరగనున్న జడ్పిటిసి ఉప ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి మారెడ్డి లతారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని హజ్ కమిటీ మెంబర్ షేక్ మహబూబ్ బాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల మండలంలోని ప్రజల సమస్యలు నెరవేరాలంటే లతారెడ్డిని రెండో నెంబర్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే మండల ప్రజల సమస్యలు నెరవేరుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే మండల ప్రజలు మార్పు కోరుకుం టున్నారని సైకిల్ గుర్తుకు ఓటేసేందుకు సిద్ధమయ్యారని, కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై, పుష్ప నాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి లాంటి లీడర్లు కూటమి ప్రభుత్వంలో చేరడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో కష్టపడి పని చేసిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుం దన్నారు. 12వ తేదీ జరగబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకే ఓటు వేసి మా రెడ్డి లతారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన ఓటర్లను ఆయన అభ్యర్థించారు.

# జగనన్న చేసిన మేలును మరువకండి

**ఓటర్లు విజ్ఞతతో ఆలోచించండి**

**శరవానిలలో ఓటర్లను ఓట్ల అభ్యర్థించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈనెల 12వ తేదీ జరగబోయే జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తుమ్మలూరు హేమంత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి శరవాణిలలో ఓటర్లను ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని, వైకాపా నాయకులకు, కార్యకర్తలకు, స్నేహితులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు ఆయన ఫోన్ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారిని అభ్యర్థించారు. కూటమి నాయకులు అధికారాన్ని, డబ్బును ఉపయోగించి గెలిచాలని చూస్తున్నారని, వాటిని లెక్క చేయకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకుని ఫ్యాన్ గుర్తుకు వేసి హేమంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా మండల ప్రజలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇక రాబోయే రోజులు మనమేనని ఇక మనకు కష్టాలు ఉండవని ఆయన అన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పులివెందుల జడ్పిటిసి ఎన్నిక నిర్వహించాలి

**సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు**



**తొండూరు. మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న జడ్పిటిసి ఎన్నికలు ఎలాంటి సమస్యలు లేకుండా మంచి వాతావరణంలో నిర్వహించాలని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు ఏరియా నాయకులు ఎన్నికల అధికారులకు విజ్ఞప్తి చేశారు నేటితో ప్రచారం ముగిసిన నేపథ్యంలో ఇప్పటికే అధికార యంత్రాంగం ఎన్నికలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు జరిగినట్లు పులివెందులలో జరిగే జడ్పిటిసి ఎన్నికకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని వారు కోరారు . గెలుపు ఓటములు సహజం, అలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వేసేందుకు కృషి జరగాలన్నారు. ఓటు హక్కుకు భంగం కలిగే చోట్ల పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే తరుణంలో వాటర్, ట్రాన్స్పోర్ట్, వృద్ధులకు, వికలాంగులకు ,ప్రత్యేక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

# పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**చెక్ పోస్టులతో పాటు బార్డర్ చెక్ పోస్ట్‌ల వద్ద వాహనాలను అణువణువూ తనిఖీలు**



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఈనెల 12న పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బంది విస్తృతంగా ఆదివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు, అద్దాలమర్రి బార్డర్ చెక్ పోస్ట్, అంబక పల్లి బార్డర్ చెక్ పోస్ట్, పార్నపల్లి బార్డర్ చెక్ పోస్ట్ లతో పాటు కణం పల్లి చెక్ పోస్ట్, నలగొండు వారి పల్లి, రాయలాపురం, చందమామ దాబా, అలవలపాడు రోడ్ సర్కిల్, ఎర్రిపల్లి చెక్ పోస్ట్ ల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది వాహనాలను అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తర్వాతే అనుమతిస్తున్నారు. పెద్దమొత్తంలో నగదు, బంగారు లేదా ఇతర విలువైన వస్తువులు, మద్యం, ఓటర్లను ప్రలోభ పెట్టే వస్తువుల తరలింపుపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచారు.

# కూటమి ప్రభుత్వం నష్టపోయిన రైతులకు రు.83 లక్షల నష్టపరిహారం అందించింది

**రచ్చబండ చర్చ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం పరిధిలోని కొత్త పల్లె గ్రామంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి రచ్చబండ వద్ద ఆదివారం గ్రామ ప్రజలతో చర్చకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి అందుతున్నాయని గ్రామ ప్రజలు తెలిపినట్టు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి మా రెడ్డి లతారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు.ఈ విధంగా గ్రామాలలో రచ్చబండ కార్యక్రమాలలో ప్రజల వద్ద కూర్చుని చర్చిస్తే వారు నిర్భాటంగా సైకిల్ కు ఓటు వేస్తామని చెప్పడం జరుగుతుందన్నారు. బోర్లలో నీళ్లు అడుగంటిపోయి రైతులు పడుతున్న కష్టాన్ని గ్రహించిన పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడిహంద్రీనీవా ద్వారా420 కిలోమీటర్లు పైపులైన్ తో ఎర్రబల్లె చెరువుకు నీళ్లు తెప్పించేందుకు బీటెక్ రవి ఎంతో కృషి చేశారన్నారు. 2024 మే 12, 13 తేదీలలో అకాలంగా కురిసిన గాలివానలకు దెబ్బతిన్న అరటి రైతులకు 693 ఎకరాలలో 314 మంది రైతులకు 83 లక్షలు నష్టపరిహారం ఇప్పించడం జరిగిందన్నారు. అప్పుడున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు మేలు చేయాలనుకుంటే చేసి ఉండేవాడని, కానీ రైతుల మీద కపట ప్రేమ చూపించి రైతులను పట్టించుకోలేదన్నారు. ఈనాడు కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలు తెలుసుకొని వారికి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా ప్రజల నాడిని బట్టి టిడిపి అభ్యర్థి మా రెడ్డి లతారెడ్డి 12వ తేదీ జరిగే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలవడం తధ్యం అన్నారు. మా రెడ్డి లతా రెడ్డి గెలిస్తే గ్రామాల్లోని సమస్యలన్నీ నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. 12వ తేదీ జరిగే ఎన్నికల్లో రెండవ గుర్తు సైకిల్ పై వేయాలని వారు రచ్చబండ వద్ద ఓటర్లను అభ్యర్థించారు.

# జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని ఆదరించండి

## వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న హేమంత్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కడప జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ దివంగత జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి కుమారుడు హేమంత్ రెడ్డికి పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు సీటు కేటాయించడం జరిగిందన్నారు. 12వ తేదీ జరిగే జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై అమూల్యమైన ఓటును వేసి హేమంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చాలన్నారు. కూటమి నాయకులు చెప్పే అపద్ధపు మాటలు నమ్మ వద్దని, డబ్బులతో ప్రలోభాలకు గురి చేస్తారని, డబ్బులకు లొంగకుండా వైకాపా పార్టీకి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి హేమంత్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఇక రాబోయే రోజులన్నీ మంచి రోజులే అని అన్నారు.

# నా సతీమణి లతాకు ఒక్క అవకాశం ఇవ్వండి

## ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తుంది
## పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** 12వ తేదీ జరగబోవు జడ్పిటిసి ఉప ఎన్నికల్లో నా సతీమణి మారెడ్డి లతా రెడ్డికి ఒక అవకాశం ఇవ్వాలని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జరగబోయే ఉప ఎన్నికలు నా సతీమణి లతా రెడ్డికి ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే ప్రజా సేవే లక్ష్యంగా అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. 12వ తేదీ జరిగే ఎన్నికలలో రెండవ గుర్తు సైకిల్ గుర్తుకు ఓటు వేసి, దీవించి మా రెడ్డి లతారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కూటమి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఇప్పటికే వాటినే నెరవేర్చడం జరిగిందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఇలాంటి అభివృద్ధి పథకాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి లతారెడ్డిని గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

# రోడ్డుపై నిలిచిన నీరు- పట్టించుకోని అధికారులు

## - ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
## - మనే రాంపల్లెలో రోడ్డుపై నిలిచిన నీరు



**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మనేరంపల్లె గ్రామంలోని ఆర్ అండ్ బి రహదారిలో పాఠశాల వద్ద నీరు పూర్తిగా నిలవడంతో వాహన దారులు చాలా ఇబ్బందులు పడుతు న్నారు. గతవారం నుంచి వర్షం కురుస్తున్న కారణంగా అక్కడ నాలుగు అడుగుల లోతు నీరు నిలవడంతో ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు కింద పడిన సంఘటనలు ఉన్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి వర్షం పడినప్పుడల్లా ఇలాగే ఉంటోందని ఆ దారిలో వెళ్లే గొల్లపల్లె, చల్లబసాయపల్లె, చిన్న సింగన పల్లె మదిరేపల్లె, బాలయపల్లె గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు చూసిన పట్టించుకోలేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇప్ప టికైనా నీరునిలువ లేకుండా చూడాలని ఈ ప్రాంతపు ప్రజలు కోరుతున్నారు. గత ప్రభుత్వంలో పాలకులు పట్టించుకోలేదని ప్రజలన్నారు. ఇప్పటి ప్రభుత్వం 14 నెలలు అయినా గాని ఈ రోడ్డకు మరమ్మతులు చేస్తామని పట్టించుకున్న పాపాన పోలేదని గుట్ట కింది గ్రామీణ ప్రజలు అంటున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ఉతుత్త వాగ్దానాలు చేస్తారే తప్ప ఇలాంటి రోడ్డుకు మరమ్మతులు చేద్దామన్న ఆశ లేదని గ్రామీణ ప్రాంత ప్రజల పేర్కొంటున్నారు

# బద్వేల్ పట్టణంలోని జే బీ బంగారు దుకాణంలో చోరీ

**72, గ్రాముల బంగారు, 07 కేజీల వెండి వస్తువులు వున్న బ్యాగ్ లతో ఇద్దరు దొంగలు చోరీ చేసి పరారైనట్లు సమాచారం..**

**విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.**




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని జే బీ బంగారు దుకాణంలో 72, గ్రాముల బంగారు, 07 కేజీల వెండి వస్తువులు వున్న బ్యాగ్ లతో ఇద్దరు దొంగలు చోరీ చేసినట్లు సరే సమాచారం.చోరీ చేసిన విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్ మజీద్ కాంప్లెక్స్ లో వున్న జె.బి బంగారు దుఖాణంలో శనివారం రాత్రి 09,గంటల సమయంలో షాప్ మూసివేసిఇంటికి తీసుకెళ్దామని బ్యాగులు సర్దుకొని బండి తీసుకువచ్చే లోపే గుర్తు తెలియని వ్యక్తి బ్యాగులు చోరీకి పాల్పడ్డారుఅని షాప్ యజమాని విశ్వనీయ సమాచారం మేరకు శనివారం రాత్రి 09,గంటల సమయంలో బంగారు నగల షాపులో ఇంటికి వెళ్లేందుకు సర్దిపెట్టి ఉన్న, 72, గ్రాముల బంగారు, 07 కేజీల వెండి వస్తువులు వున్న బ్యాగ్ లతో ఇద్దరు దొంగలు ఒక స్మార్ట్ గా షాపులోకి ప్రవేశించి బ్యాగులో సర్ది ఉన్న బంగారు వెండి నగలను చోరీ చేసి బైక్ లో పరారైనట్లు షాప్ యజమాని తెలిపారు .విషయం తెలుసుకున్న బద్వేల్ పోలీసులు రాత్రి నుండి చోరీకి గురైన వ్యక్తులపై ప్రత్యేక నిగా ఉంచారు పూర్తి విషయాలు తెలియవలసి ఉంది, బంగారు దుకాణం యజమాని తెలిపిన సమాచారం మేరకు బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణానికి చెందిన కనుమర్లపూటీ రామ సుబ్బారావు సతీమణి సిద్ధ కుమారికి బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ముఖ్యమంత్రి సహాయ నిధి లక్ష రూపాయల చెక్కును అందజేశారు.


# గొర్రెల కాపరి పై ఎలుగుబంట్లు దాడి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం యరసాల గ్రామానికి చెందిన బాయకట్టు నాగరాజు అనే వ్యక్తి గొర్రెలను మేపుకొనుటకు ఆదివారం టేకూరుపేట దగ్గరలో ఉన్న కొండకు వెళ్లాడు. ఒక్కసారిగా పిల్లల తల్లి ఎలుగుబంటి నాగరాజు పై దాడి చేసింది. ఎలుగుబంటి దాడి చేయడంతో నాగరాజు బిగ్గరగా కేకలు వేశాడు. అక్కడే ఉన్న కొంతమంది గొర్రెల కాపరులు రావడంతో ఎలుగుబండ్లు పరారైనట్లు తెలిపారు. ఎలుగుబంట్ల దాడిలో నాగరాజు ముఖానికి, చేతులకు తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే అతనిని పోరుమామిళ్ల ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కొరకు కడప రిమ్స్ కు తరలించారు.

# మా తెలుగు తల్లికి మల్లెపూదండ అల్లినవాడు శంకరంబాడి సుందరాచారి

## డాక్టర్ చింతకుంట శివారెడ్డి వెల్లడి.




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మా తెలుగుతల్లికి మల్లెపూదండ' గీత రచనతో చిర యశస్సును సంపాదించిన సుందర కవి శంకరంబాడి సుందరాచారి అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఆదివారం సాయంత్రం బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో ప్రసన్న కవి శంకరంబాడి సుందరాచారి 112వ జయంతి ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముందుగా పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి శంకరంబాడి సుందరాచారి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఆ తర్వాత డా.చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ శంకరంబాడి సుందరాచారి పేద బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారని, అయినప్పటికీ బ్రాహ్మణ ఆచార సంప్రదాయాల పట్ల విముఖత కలిగి స్వతంత్ర భావాలతో వ్యవహరించేవారని అన్నారు. సుందర రామాయణం, సుందర భారతం, బుద్ధగీతి, సుందర సుధా బిందువులు వంటి పుస్తకాలు ఆయనకు మంచిపేరు తెచ్చాయని అన్నారు. శంకరంబాడి సుందరాచారి జీవిత సాహిత్యాలను పరిచయం చేస్తూ డా.జానమద్ది హనుమచ్ఛాస్త్రి 'ప్రసన్న కవి శంకరంబాడి సుందరాచారి' అనే గ్రంథాన్ని రచించారని అన్నారు. 1975లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంలో రవీంద్రభారతిలో టంగుటూరి సూర్యకుమారి 'మా తెలుగుతల్లి' గీతం గానం చేస్తుండగా, గీత రచయిత శంకరంబాడి గురించి మండలి వెంకట కృష్ణారావు వంటి మంత్రుల మధ్య చర్చ వచ్చిందని, అక్కడే అనామకంగా సభలో ఉన్న శంకరంబాడి ని గుర్తించి ఆయనను సత్కరించారని, రూ.250/ శాశ్వత గౌరవ వేతనాన్ని ప్రకటించారని అన్నారు. 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గీతాన్ని ఆలపించి గీత రచన విశిష్టతను కొనియాడారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు మాట్లాడుతూ ఆయన ఉద్యోగం కోసం ఆంధ్రపత్రిక వ్యవస్థాపకులు దేశోద్ధారక నాగేశ్వరరావును కలిసినప్పుడు ఆయన 'నీకు తెలుగు వచ్చా?' అన్నప్పుడు, 'మీకు తెలుగు రాదా?' అని ఎదురు ప్రశ్న వేసిన ధ్యైర్యశాలి అని అన్నారు. ఆ తర్వాత ఆంధ్రపత్రికలో అచ్చుతప్పులు దిద్దే ఉద్యోగం చేశారని, అక్కడ కూడా ఆయన భావాలకు విరుద్ధంగా పనిచేయాల్సి రావడంతో ఆ ఉద్యోగాన్ని వదిలేశారని అన్నారు. శంకరంబాడి సుందరాచారి ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయ పర్యవేక్షకులుగా కూడా పనిచేశారని అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం జర్నలిజంశాఖ అధ్యాపకులు డా.తుమ్మలూరు సురేష్‌బాబు మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆయనను 'ప్రసన్నకవి' బిరుదంతో సత్కరించిందని అన్నారు. 'శంకరంబాడి సుందరాచారి నేను' అనే పేరు తేటగీతిలో చక్కగా ఇమడడం వల్ల, ఆయనకు తేటగీతిపై మక్కువ ఏర్పడి రచనలన్నింటినీ తేటగీతి ఛందస్సులోనే చేశారని అన్నారు. మహాత్మాగాంధీ మరణించిన సందర్భంలో 'బలిదానం' అనే కావ్యం రాశారని, ఏకలవ్యుని వృత్తాంతంతో 'ఏకలవ్య' అనే ఖండకావ్యం, జానపద శైలిలో అనేక గీతాలు రాశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సిబ్బంది, సూర్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎం.ప్రభాకర్, పాఠకులు జయప్రసాద్, రంగ, చరణ్ కుమార్, చంద్రశేఖరరెడ్డి, వెంకటరమణ, పేట మహేంద్ర తదితరులు పాల్గొన్నారు..

# అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కయ్యారా ?

నాణ్యతలేని రోడ్లు నిర్మించడం ఎంతవరకు సమంజసం - ఆల్ ఇండియాహ్యూమన్ రైట్స్ సభ్యులు మండిపాటు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం బొప్పాపురం వద్ద పేరమ్మగారి పల్లె వద్ద జరుగుతున్న సిక్స్ వే రోడ్డు నిర్మాణ పనులను ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు ఆదివారం పరిశీలించారు.బెంగళూరు నుండి విజయవాడకు వెళ్లే ఈ సిక్స్ లైన్ హైవేలో కాంట్రాక్టర్లు నాణ్యత లేని నాసిరకపు రోడ్డును నిర్మించడం జరుగుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోడ్డు నిర్మాణ పనిని చూసి మేఘ కంపెనీకి చెందిన కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కయ్యారా అని వారు సందేహాన్ని వెలిబుచ్చారు. అక్కడకు వెళ్లి పనులను సందర్శిస్తే ఒక్కొక్క రాయి 20 కేజీల నుండి200 కేజీల వరకు బరువున్న పెద్ద పెద్ద రాళ్లను రోడ్డుకు వేయడం జరుగుతుంది. 20 అడుగుల ఎత్తులో ఉన్న ఈ రోడ్డుకు క్రింది భాగాన పెద్దపెద్ద రాళ్లను వేసి దానిపై మట్టిని వేయడం ఎంతవరకు సమంజసం అంటున్నారు. బండరాళు కూడా వేసి దానిపైన మట్టికప్పడం జరుగుతున్నది. ఈ రకంగా గ్రీన్ హైవే సిక్స్ లైన్ రోడ్డును నిర్మిస్తున్నారని, ఈ రోడ్డు ఎంతో కాలం ఉండదన్నారు. కాంట్రాక్టర్లు ఈ రకమైన నాణ్యతలేని రోడ్డును నిర్మిస్తుంటే కాంట్రాక్టర్ల పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు నిలదీశారు. భావితరాలకు ఉపయోగపడే ఈ రోడ్డును తక్షణమే క్వాలిటీ కంట్రోల్ అధికారులు రోడ్డును పరిశీలించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. నాసిరకంగా రోడ్లు నిర్మించి టోల్ గేట్ల ద్వారా వేల కోట్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణలో నాణ్యత గల రోడ్డువేసే విధంగా అధికారులు తక్షణమే చర్యలు తీసు కోవాలన్నారు. రోడ్డు నిర్మాణ పనులు ఇదేవిధంగా పునరావృతం అయితే దీనిపై చట్టపరమైన చర్యల కొరకు కోర్టును ఆశ్రయించవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు గంగన్న ఫణి రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** సీఎం సహాయనిధి పేదలకు ఒక వరంలాం టిదని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, పేర్కొన్నారు. ఆదివారం మైదుకూరు టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైనా 11లక్షల 50వేల 350 రూపాయల చెక్కులను మైదు కూరు నియోజవకవర్గానికి చెందిన దాదాపు 20మంది బాధిత కుటుం బాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కె సి కెనాల్ నీటి సంఘం ఛైర్మెన్ గురవిరెడ్డి, చాపాడు మండల టీడీపీ అధ్యక్షుడు పల్లవోలు సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, దువ్వూరు మండల టిడిపి అధ్య క్షుడు బోరెడ్డి రమణారెడ్డి,భాస్కర్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధులను కాపాడిన పోలీసులు, ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మండలానికి చెందిన ఇరువురు వృద్ధులను ఆదివారం పోలీసులు, ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది కాపాడారు. వివరాల్లోకెళితే.... మండలంలోని రేగల్లపల్లె గ్రామానికి చెందిన గండి చిన్న సుబ్బరాయుడు, భార్య గండి నారాయణమ్మలు నది లోనికి వేళ్లగా మైలవరం డ్యాం నుండి నీరు వదలడంతో నీటి ప్రవాహము పెరగడంతో నీటిలో ఇరుక్కొని పోయారు. కాగా డయల్ 100 కి సమాచారం ఇవ్వడంతో పోలీసు, ఫైర్ డిపార్ట్మెంట్ వాళ్ళు అక్కడికి చేరుకొని ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది బోట్ ద్వారా నది లోకి వెళ్లి వారిని రక్షించారు.

# కబ్జాదారుల చేతుల్లో చెర్లోపల్లి ప్లాట్లు ?

### నిస్సహాయ స్థితిలో లబ్ధిదారులు అధికారుల మద్దతుతో కబ్జాదారుల హవా!
### అధికారుల అండతో అక్రమ నిర్మాణాలకు ఊతం!
### అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేనా?
### కబ్జాదారులపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేస్తారా?

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలంలోని పాపాసాహెబ్ పేట పంచాయతీ పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో, 2009లో ఇల్లు లేని సుమారు 3000 మంది నిరుపేదల కోసం ప్రభుత్వం ఉచితంగా ఇంటి స్థలాలను కేటాయించింది. అందులో భాగంగా 800 నుండి 1500 మంది వరకు కుటుంబాలు హౌసింగ్ లోన్ సాయంతో ఇండ్లను నిర్మించుకోగలిగారు. అయితే ఆర్థిక పరిస్థితుల కారణంగా మిగిలిన వారు తమకు కేటాయించిన ప్లాట్లను ఖాళీగానే వదిలివేశారు. ఖాళీ స్థలాలపై కబ్జాదారుల కన్ను అధికారుల మౌనానుసరణ గత పది సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ప్లాట్లపై కొందరు ప్రభావవంతులు కన్నేశారు. తమకు హక్కులు లేకపోయినా, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఒక్కొక్కరుగా 4 నుండి 10 ప్లాట్లు కబ్జా చేసి పెద్ద పెద్ద భవంతులు నిర్మించుకున్నారని అక్కడి ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.స్థానికుల కథనం ప్రకారం, ఈ అక్రమాలకు అధికారుల నుండే మద్దతు ఉన్నట్టు స్పష్టమవుతోంది. వారు చూసి చూడనట్లు వదిలేస్తున్నారట. ముడుపులు చెల్లించడం వల్లే ఈ మౌనం కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### చెర్లోపల్లి వాసులకు కబ్జాదారుల నుంచి విముక్తి కల్పిస్తాను ఎమ్మెల్యే హామీ



ఈ పరిస్థితులపై ఇటీవల సూపరిపాలన ఇంటింటికి కార్యక్రమంలో చెర్లోపల్లి గ్రామస్తులు తమ బాధను స్థానిక ఎమ్మెల్యేకు తెలిపిన విషయం తెలిసిందే. కమలాపురం ఎమ్మెల్యే, ఈ అంశాన్ని బహిరంగ సభలో ప్రస్తావిస్తూ చెర్లోపల్లి వాసులకు కబ్జాదారుల నుంచి విముక్తి కల్పిస్తానుఅని స్పష్టం చేసినట్లు ప్రజలు చెబుతున్నారు అయితే ఈ హామీ నెరవేరుతుందో లేదో వేచి చూడాల్సిందే అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# జడ్పీటీసీ ఉప ఎన్నికలకు భారీ బందోబస్తు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలోని పులివెందుల ఒంటిమిట్ట ఈనెల 12న మంగళవారం జరుగుతున్న జడ్పిటిసి ఉప ఎన్నికలకు భారీగా బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు,పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక కు 550 మంది పోలీసులు, 4 ఏపీ ఎస్పీ ప్లటూన్లు, ఏ ఆర్ పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన బందోబస్తు చేపట్టామని పులివెందులలోని అన్ని పోలింగ్ స్టేషనులను సమస్యత్మక ప్రాంతాలుగా గుర్తించి డ్రోన్ కెమెరాల ను సిసి కెమెరాల తో నిఘ ఏర్పాటు చేశామన్నారు పులివెందుల జడ్పిటిసి ఎన్నికలు జరిగే ప్రాంతాలలో అల్లర్లకు పాల్పడతారన్న వారందరిని ముందుగానే అరెస్ట్ చేయడం జరిగింది అన్నారు, ఇప్పటికే పులివెందులలో 500 మంది పైన బైండోవర్ కేసుల నమోదు చేశామన్నారు,ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు, అల్లర్లు సుశిష్టరు అన్న అనుమానంతో 650 మంది పై బైండోవర్ కేసు నమోదు చేశామన్నారు,స్థానికంగా కానీ వారు గ్రామాల్లో ఉండటానికి వీలు లేదని ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామన్నారు,ఎక్కడా ఎటువంటి అల్లర్లు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు ఎన్నికల రోజు ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు

## ఉప ఎన్నికల్లో యథేచ్ఛగా డబ్బు పంపిణీ

- ప్రజాస్వామ్యం కాదు.. ధనస్వామ్యం
- కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం స్థానంలో ధనస్వామ్యం వీరవిహారం చేస్తుందని, యథేచ్ఛగా డబ్బు పంపిణీ వరదలా ప్రవహిస్తోందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నానాటికీ తీసికట్టు నాగంభట్లు అన్నట్లు తయారైందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో వైకాపా, టీడీపీ కూటమి పార్టీలు దొందూ దొందే అనేలా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపించారు. ఓటుకు పదివేల వరకు ఇస్తారని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారని, ఎక్కడికి పోతోంది ప్రజాస్వామ్యం? అని ప్రశ్నించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దీనిని ప్రజాస్వామ్యం అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

## పాదయాత్రగా బ్రహ్మంగారిమఠం చేరిన భక్తులు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ని దర్శనం కోసం పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం తాతి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన భక్తులు పులివెందులలో శుక్రవారం బయలుదేరి ఆదివారం సాయంత్రం బ్రహ్మంగారిమఠానికి చేరుకున్నారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్నారు వీరికి మఠం యాజమాన్యం ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. మఠం ప్రాంగణంలో శ్రీ జై వీర బ్రహ్మ జై గోవింద మాంబజై , శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి తత్వాలు తో భజనలు నిర్వహించారు. ఈ భజన కార్యక్రమానికి మఠం సిబ్బంది భజనకు కావాల్సిన ఏర్పాటు చేశారు. గత పది సంవత్సరములగా ప్రతి సంవత్సరం పాదయాత్రగా వస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులను దాడి చేసిన పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరాను సస్పెండ్ చేయాలి

**పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న**



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా విద్యార్థులును ఇష్టానుసారంగా దాడి చేయడం సరైనది కాదని ఇంటర్ అధికారులు స్పందించి బాధ్యత ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. ఆదివారం కడప నగరంలో పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో మాట్లాడుతూ.. పెండ్లిమర్రి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల చెందిన విద్యార్థులును ప్రార్థన సమయానికి రెండు నిమిషాలు హాజరు కాలేదుని సాకుతో లెక్చరర్ సాయిరాం సహాయంతో ప్రిన్సిపల్ ఇందిరా పలువురు విద్యార్థులను తమ ఛాంబర్ లోకి పిలిపించుకొని ఇష్టానుసారంగా దాదాపు గంట పైగా అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడి చేయడం జరిగిందిని, సరైనది కాదని ఇది మానవ హక్కుల ఉలంగనే ఈ వ్యవహారం మొత్తం వీడియో కూడా వైరల్ అయి దాదాపు పది రోజులు కావస్తున్నా ఇంతవరకు ఇంటర్ అధికారులు పట్టినట్లు వ్యవహరించడం సిగ్గుచేటుని అన్నారు.కావును ఇంటర్ అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా బాధ్యత ప్రిన్సిపాల్ ఇందిరా మరియు లెక్చరర్ సాయిరామ్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నాయకుడు మహేష్ పిడిఎస్ యు నగర నాయకుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**-ఏబీవీపీ అభిలాష్ - వసతి గృహాల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ఇంచార్జ్ వార్డెన్‌ల ఆస్తులపై సిట్ విచారణ జరపాలి - లోకల్ హాస్టల్ వర్కర్లను తక్షణమే తొలగించాలి - హాస్టల్స్ లో మెనూను పాటించాలి**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం లో ఉన్న సంక్షేమ వసతి గృహాల లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ వార్డెన్ల అక్రమ ఆస్తులపై సిట్ విచారణ చేపట్టాలని ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్ డిమాండ్ చేశారు. స్థానిక పోరుమామిళ్ల, కలస పాడు, నరసాపురం, బి. కోడూరు హాస్టల్లను ఏబీవీపీ బృందం పరిశీలించారు .ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి హాస్టల్స్ లో వున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులకు సమస్యలతో స్వాగతం పలుకుతు న్నాయన్నారు. లోకల్ వర్కర్లు ఉండటం వల్ల రాత్రులలో, భోజనాలు వడ్డించే సమయాలలో హాస్టల్లో వర్కర్స్ ఉండకుండా వారి సొంత పనులు చూసుకుంటున్నారని గతంలో కాశినాయన మండలం నరసాపురం బాలుర వసతి గృహంలో చెప్పిన పనులు చేయలేదని,పిల్లలను కొట్టడం, దారుణమైన పదజాలంతో తిట్టడం,వారిని భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన ద్వారా పిల్లలు అసతి గృహాలకి వెళ్లాలంటేనే భయపడుతున్నారు.అలాంటి వర్కర్ పై ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకోకపోవడం,అధికారుల ఉదాసీనత వల్ల వసతి గృహాల పిల్లలకు సమస్యలు అధికం కావడం జరుగుతుందని అన్నారు. వసతి గృహాలలో మౌలిక వసతులు కరువయ్యాయన్నారు.ఒక వార్డన్ కు రెండు మూడు హాస్టల్ ఇన్చార్జి ఇచ్చి, అవినీతి అక్రమాలకు పాల్పడడానికి జిల్లా అధికారులే లైసెన్స్ ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు.వసతి గృహాలలో ఫిల్టర్ వాటర్ ఇవ్వకపోవడం కారణంగా విద్యార్థులు అనేక అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారని తెలిపారు. లెటిన్,బాత్రూం లుశుభ్రం చేయకపోగా కనీసం డోర్లు కూడా ఏర్పాటు చేయడం లేదని మండిపడ్డారు.అందువల్ల పిల్లలు బహిర్భూమికి బయటికి వెళ్లాల్సి వస్తుందని అర్ధరాత్రి అపరాత్రి ప్రమాదాల బారిన పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్రం లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వార్డెన్ల ఆస్తులపై విచారణ చేపట్టాలని ఇంచార్జ్ వార్డెన్ లకు కొమ్ముకాస్తున్న జిల్లాల సంక్షేమ వసతి గృహాల అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అధికార దుర్వినియోగం చేస్తున్న కూటమి నాయకులు

**ప్రశాంతంగా ఉన్న పులివెందులను రక్తపాతం పారిస్తున్న కూటమి నాయకులు**

**అక్రమార్గాల్లో, అక్రమ పద్ధతుల్లో ప్రజలను భయభ్రాంతులను చేస్తున్న కూటమి**

**ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఫ్యాక్షనిజాన్ని ప్రేరేపించిన కూటమి**

**కూటమీ ప్రభుత్వానికి ఒక న్యాయం ప్రతిపక్షానికి ఒక న్యాయమా?**

**ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల రూరల్ మండలం వైసీపీ కార్యకర్తలకు ఓటర్ మహాశయులకు నేను మీ ఎంపీ అవినాష్ రెడ్డిని విజ్ఞప్తి చేయడం ఏమనగా ఆగస్టు 12 తేదీ నాడు అనగా మంగళవారం రోజు జరుగు జడ్పిటిసి ఉప ఎన్నికలల్లో వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకి ఓటేసి తుమ్మల హేమంత్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థన. ఈ సందర్భంగా జగన్ క్యాంపు కార్యాలయంలో ఎంపీ అవినాష్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఈ జెడ్పిటిపి ఉప ఎన్నికల సంబంధించి కూటమి ప్రభుత్వం అక్రమార్గాల్లో, అక్రమ పద్ధతుల్లో ప్రజలను భయభ్రాంతులను చేసి అలాగే వైఎస్ఆర్సిపి నాయకులను మూకుమ్మడిగా బైండోవర్లు చేయాలని ప్రయత్నం సాగుతున్నాయి. ఇందులో భాగంగా గత రెండు రోజుల నుంచి ఎక్కడైతే ఉప ఎన్నికలు జరుగుతున్నాయో ఆయా గ్రామాల నుంచి అలాగే చుట్టుపక్కల గ్రామాల నాయకులను కూడా పోలీసులు పిలిపించి కూటమి ప్రభుత్వం ఆదేశాలతో భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతుంది. అలాగే వైస్సార్సీపీ పార్టీ తరపున ఎవరూ కూడా ఏజెంట్గా కూర్చొవద్దని బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారు. ఇకపోతే గతవారం మనం చూసాం ఈప్రయత్నంలో భాగంగా సైదాపురం సురేష్ అలియాస్ సైదాపురం చంటిని రోడ్డు మీద కొట్టడం జరిగింది. అలాగే ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ని వేల్పుల రామును అంతమొందించాలని వాహనాల మీద దాడి చేసి పెట్రోల్ పోసి నిప్పు అంటించి చంపాలని విఫలయత్నం చేశారు. ఆ విషయాలన్నీ ఆ వీడియోలను కూడా మనం చూశాం. ఇలాంటివి ఇంకా చేయాలని ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. రక్త గాయాలతో పోలీస్ స్టేషన్ కి వెళ్లి కేసు నమోదు చేస్తే ఈ హత్యా ప్రయత్నం కాదు అన్నట్టు మాట్లాడతారు. ఈ పోలీస్ యంత్రాంగం .ఇదే పోలీసు యంత్రాంగం జెండాలు పీకితే హత్యా ప్రయత్నం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. ఇదేమి న్యాయం? కూటమీ ప్రభుత్వానికి ఒక న్యాయం ప్రతిపక్షానికి ఒక న్యాయమా? ఇలాంటి వాటిని ప్రోత్సహించడం వలన పోలీసు యంత్రాంగాన్ని కూడా చట్టాల ముందు దోషులుగా నిలబెడుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. గత 40 సంవత్సరాల కిందట మరిచిపోయిన ఫ్యాక్షనిజాన్ని తిరిగి పెంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఫ్యాక్షనిజాన్ని ప్రేరేపించి కూటమి ప్రభుత్వం స్వలాభం పొందాలని ప్రయత్నిస్తుంది ఇది ఏ మాత్రం సమంజంశం కాదు. ఇందులో భాగంగా ఎన్నికల నియమావళిని అతిక్రమించి ఒక ఉరి ఓటర్లను ఇంకొక ఊరిలో ఓట్లు వేసేటట్టుగా ఎలక్షన్ కమిషన్ కూడా తప్పుదోవ పట్టించి పక్క ఊరిలో పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. అది కూడా ఒక ఊరు నుంచి ఒక ఊరికి దాదాపుగా నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల దూరం ఉన్నది ఈ నాలుగైదు కిలోమీటర్లు వెళ్లి ఎలా ఓటు వేస్తారు దీనీని నిశితంగా పరిశీలిస్తే వారి దురుద్దేశం, ఏం చేయాలనుకుంటున్నారు అనేది మనకు అర్థమవుతుంది. దీని ద్వారా ఓటింగ్ శాతం తగ్గించి చివరి గంటలలో రిగ్గింగ్ చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ప్రయత్నం కాదు అది నిజమే వారు ఏనాడు కూడా సక్రమంగా ఎలక్షన్ చేయలేదు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గాని ఇలాంటి దుందుడుకు చర్యలకు ఎప్పుడూ పూనుకోలేదు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరగలేదు . మా కార్యకర్తలు మా నాయకులు ఎంతో సమన్వయంతో మెలుగుతు ఎన్నికలలో పాల్గొనేవారు. గత ఎలక్షన్లలో అంటే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి బెదిరింపులు గాని దాడులు గాని గొడవలు గాని హత్యా ప్రయత్నాలు కానీ ఎక్కడ చేసిన దాఖలాలు లేవు. కానీ నేడు కూటమి ప్రభుత్వం మానిన గాయాన్ని తిరిగి పుండు చేస్తుంది. ఇది ఏమాత్రం మంచిది కాదు. కూటమి ప్రభుత్వం రాకముందు ప్రజలతో సంతోషంతో తమ తమ రైతు పనులు చేసుకుంటూ సంతోషంగా ఉండేవారు. కానీ కూటమి ప్రభుత్వము తిరిగి ఫ్యాక్షనిజాన్ని ప్రేరేపిస్తోంది. మీ పార్టీ ఉనికి కోసం అభం శుభం తెలియని



ప్రజల మధ్య ఫ్యాక్షనిజాన్ని ప్రయోగించడం ఎంతవరకు సమంజసం కావున ఇలాంటి వాటిని ప్రోత్సహించవద్దు.కానీ నేడు కూటమి ప్రభుత్వం వారిచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఆరోకోరో హామీలు నెరవేర్చి మొత్తం ప్రభుత్వ పాలన కి వదిలేసి వైఎస్ఆర్సిపి కార్యకర్తలను నాయకులును ఎలా ఇబ్బంది పెట్టాలి ఎలా జైలులో పెట్టాలి అనే కోణంలో ప్రయత్నిస్తున్నరూ తప్ప వారిచ్చిన హామీలు అమలుచేద్దామని ఏ కోసాన కూడా లేదు. ఈ సూపర్ సిక్స్ మరి ముఖ్యమైన మా అక్క చెల్లెల సంబంధించి ఆడబిడ్డ నిది అని పేరు పెట్టి 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు సంవత్సరానికి 18000 ఇస్తాము అని హామీ ఇచ్చి దాని అమలు చేయకుండా, ఉచిత గ్యాస్ అని చెప్పి దాని అమలచేయకుండా, ఉచిత బస్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా, నిరుద్యోగ భృతి అమలు చేయకుండా, రైతు భరోసా ఇవ్వక కాలం గడుపుతున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్తను ఎలాగైనా సరే ఇబ్బందులు పెట్టాలని , నాయకులపై ఇష్టంమొచ్చిన రీతిలో కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదా మీరు ప్రజలకి చేసే మంచిపని. ఈ తప్పుడు కేసులు, ఈ బెదిరింపులు, ప్రజలను భయభ్రాంతులను చేయడం డబ్బులకు ప్రలోబపట్టడం ఇవన్నీ తాత్కాలికం.ఈ కూటం ప్రభుత్వం రాబోయే రెండు మూడు రోజుల్లో కూడా ఇలాంటి అక్రమ నిర్బంధాలు బెదిరింపులు, ప్రలోబలు పెట్టడం జరుగుతాయి. కాబట్టి ఎవరూ కూడా ఎలాంటి ప్రలోభాలకు లేకుండా మన వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించుకుని మన నాయకుడు జగనన్న మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జడ్పిటిసి ఎన్నికల్లో హేమంత్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని మనవి చేసుకుంటున్నాం.కాబట్టి ఓటర్ మహాశయులారా ఒకసారి ఆలోచించండి ఇలా ఫ్యాక్షనిజాన్ని ప్రేరేపించే పార్టీలకు, ప్రలోపెట్టే పార్టీ గాని, భయభ్రాంతులకు గురి చేసే పార్టీ గాని మనకు అవసరమా గత ఎన్నికల్లో మనం ఎంత హుందాగా ఓటేశాము అనేది కూడా ఒకసారి ఆలోచించండి. తిరిగి మన జగనన్న ప్రభుత్వాన్ని మనం తెచ్చుకోవాలి అంటే ఇప్పుడు ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి హేమంత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నా.చివరిగా మీ అందరికీ ఒక విషయం చెప్పదలుచుకున్నాను. గత వారం పది రోజుల నుంచి కూటమి ప్రభుత్వం మన వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులను ఎన్నో కేసులు, ఎన్నో దాడులు, హత్యాప్రయత్నాలు, బెదిరింపులు, ప్రలోభపెట్టడాలు చేసినసరే రొమ్ముఒడ్డి గట్టిగా నిలబడ్డారు. మీ పోరాటపటిమకు, ధైర్యసాహసాలకు హ్యాట్సాఫ్. ఇవన్నీ దాటుకొని చివరి ఘట్టాన్ని చేరుకున్నాం. అదే ఓటు వేయడం ఒకసారి మీ మనస్సాక్షిగా ఆలోచించి మీ ఓటుని వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థన.కావున ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థి అయినా తుమ్మల హేమంత్ రెడ్డి నిఅఖండ మెజారిటీతో గెలిపించి కూటమి పార్టీకి ఒక గుణపాఠం చెప్పాలి అని మనవిచేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి శ్రావణమాస ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం సహస్ర నామార్చన కుంకుమార్చన తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ, అంకాలమ్మ తల్లికి ప్రతి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, వాటిలో భాగంగా శ్రావణమాసం పురస్కరించుకొని అంకాలమ్మ తల్లికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ది కడప బాడీ బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక



కడప టౌన్, మేజర్‌న్యూస్ : నగరంలోని మిస్టర్ ఫిట్ జిమ్ నందు ఆదివారం ది కడప బాడీ బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్య వర్గం కార్యక్రమం ను నిర్వహించారు.ది కడప బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా రషీద్,అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యూనుస్ బాషా, కోశాధికారి గా మెరిన్ ప్రసాద్ ను ఎన్నుకున్నారు.అలాగే చైర్మన్ గా ఇ.వి కుమార్, ఎగ్జిటివ్ చైర్మన్ గా డాక్టర్ ఎస్ ఎం డి తాహిర్, గౌరవ అధ్యక్షులు నూనె నాగేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెహెరాజ్ లను ఎనుకున్నారు.ఈ ది కడప బాడీ బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు రాజు ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప జైల్ శాఖ అధికారి అమర్ బాషా, కమలాపురం జైల్ శాఖ అధికారి గంగాధర్, వైయస్సార్ సిపి ప్రతినిధులు కుంటి నాగేంద్ర, దేవి రెడ్డి ఆదిత్య,కార్పొరేటర్ షఫీ, కదిరి కిరణ్ పాల్గొన్నారు. నూతన అధ్యక్షులు రషీద్ మాట్లాడుతూ బాడీ బిల్డర్స్ శ్రేయస్సు కోసం అసోసియేషన్ పని చేస్తుందని బాడీ బిల్డర్స్ కి పోటీలలో ఎలాంటి అన్యాయం జరిగినా అసోసియేషన్ ముందుకు ఉంటుందని పేర్కొన్నారు. కోశాధికారి మెరిన్ ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తు లో అసోసియేషన్ కు మరింత ముందు తీసుకొని వెళ్తామన్నారు .ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి షేక్ సీమా, సీనియర్ బాడీ బిల్డర్స్ మైఫుజ్ అలీ,గౌస్, అన్నమయ్య జిల్లా ప్రతినిధులు హఫీజ్, ఫయాజ్,మస్తాన్, నంద్యాల జిల్లా ప్రతినిధులు ఖాజా ఉస్మాన్, ఎన్ టి ఆర్ జిల్లా ప్రతినిధులు ఖాదర్, సత్య సాయి జిల్లా ప్రతినిధులు ఆరిఫ్, అసోసియేషన్ ప్రతినిధులు విజయ్ కుమార్, రాజా, పాల్గొన్నారు.

# కల్వరి టెంపుల్‌లో ఘనంగా రమేష్ జన్మదిన వేడుకలు



కడప ఎడ్యుకేషన్ (మేజర్‌న్యూస్) : జిల్లా కల్వరి టెంపుల్ లో ఎగ్జిక్యూ టివ్ రమేష్ జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు ఈ సందర్భంగా టెంపుల్ పెద్దలు మాట్లాడుతూ సురేష్ మరిన్ని పుట్టినరోజు లు జరుపు కోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆయన భార్య అనిత, కుమారుడు,నవనీత్ మరో ఎగ్జిక్యూ టివ్ వీర స్వామి, రెప్రజెం టేటీస్ బ్రదర్ కొమ్ముల పాటి సురేష్ నాగార్జున, సిస్టర్ జోష్ఞ బ్రదర్ ఆశిష్ వర్ధన్, మాలమ హానాడు సోషల్ మీడియా అధ్యక్షులు వై పెద్దబాబు తదితరులు పాల్గొన్నారు

# ఖోఖో రాయలసీమ పోటీలకు ఎంపికైన దువ్వూరు యువకులు



దువ్వూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరుకుచెందిన షేక్ మక్బుమ్ సాబ్, షేక్ అబ్దుల్ కలాం అన్న దమ్ములు కడప లో డీఎస్సీ స్టేడియం లో ఈ నెల 8వ తేదీన జరిగిన ఖోఖో పోటీలలో రాయలసీమ ఖో ఖో పోటీలకు ఎంపికైయ్యారు అని పిఈటి మాస్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు కడప ఖో ఖో టీం తరుపున ఈ నెల 16వ నుంచి తిరుపతి లో జరిగే రాయలసీమ ఖోఖో పోటీలలో పాల్గొనున్నారు పని పీఈటి మాస్టర్ తెలిపారు.

# వెల్లటూరు ఇక బుడమేరే

### వరి నాట్లు వేద్దాం రండి బహుజన సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు అందెల బాల ఓబయ్య పిలుపు



పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లటూరు గ్రామ ప్రధాన రహదారిలో వర్షానికి దెబ్బతిన్న రోడ్డులో ఆ బురద నీటిలో వర్షం వస్తే పాదచారులకు, వాహనదారులకు నరకప్రాయమే..... విలేకరులు వర్షం వచ్చిన ప్రతిసారి వార్త కథనాల లో కథలు కథలుగా ప్రచురిస్తున్నా మాకు వినబడదు, మాకు కనపడదు అన్న రీతిలో ఉన్న అధికారులను, నాయకులను నిలదీసి ప్రశ్నిస్తే తప్ప పనులు జరగవన్న పరిస్థితి కనబడుతోంది.నియోజకవర్గంలోని అధికార, ప్రతిపక్ష నాయకులు అప్పుడప్పుడు ఈ రహదారిలో ప్రయాణిస్తున్నా వారి కంట ఈ దారుణ దృశ్యాలు కనపడవా అంటూ ప్రజలు ప్రశ్నించుకోవడం గమనించాల్సిన విషయమని కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి వేల కోట్లు రహదారులకు కేటాయించామని చెప్పుకోవడం కేవలం వార్తా కథనాలకు తప్ప చేతలకు లేవేమో అనిపిస్తోంది అని ఆయన పేర్కొంటూ త్వరలో బహుజన సమాజ్ పార్టీ నాయకత్వంలో వరి నాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నామని,, పాలకులు ఈ విషయంపై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు..

# ఘనంగా రవిశంకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ -ఆర్ ఎస్ యు వ్యవస్థాపక అధ్యక్షుడు వెలుతుర్ల రవిశంకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కడప నగరంలో ఘనంగా నిర్వహించారు. మొక్కలు నాటి అనంతరం వారి కార్యాలయంలో ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ 2014 జూలై 5 వ తేదీన రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ స్థాపించి విద్యారంగ సమస్యల పరిష్కార సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక మందిని విద్యార్థి నాయకులుగా తయారుచేసి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న నాయకుడు రవిశంకర్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. అనంతరం ఆర్ ఎస్ యు వ్యవస్థాపక అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యక్షంగా. పరోక్షంగా. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

# చిన్న మునిరెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్ : స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బివిస్ రమణారెడ్డి తండ్రి, పులివెందుల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భూమిరెడ్డి సింగారెడ్డి గారి చిన్న మునిరెడ్డి కి ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్నాథరెడ్డి, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కూటమితోనే సాధ్యం



పులివెందుల మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి సంక్షేమము కూటమి ప్రభుత్వముతోనే సాధ్యమ వుతుందని, రానున్న జడ్పిటిసి ఎన్నికల లో మా రెడ్డి లతా రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కూటమి నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పులివెందుల మండలంలోని అచ్చవెల్లి ఎస్ సి కాలనిలో పులివెందుల కూటమి జడ్పీటిసి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన మారెడ్డి రాంరెడ్డి, మారెడ్డి జయ భరత్ రెడ్డి , శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,డోన్ టీడీపీ ఇంచార్జ్ సుబ్బారెడ్డి లు ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలను కొనసాగించారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి భరత్ రెడ్డి లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేవా అని తెలుసుకుంటూ అర్హత కలిగి పథకాలు అందరి వారికి తక్షణమే పథకాలు అంటే విధంగా చర్యలు చేపడతామని తెలియజేస్తూ రానున్న జడ్పిటిసి ఎన్నికలలో సైకిల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.